తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం



గురువారం డిసెంబర్ 18 2025 | సంపుటి :03 | సంచిక :168 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## కీచక పాలకుల చేతిలో
# నలుగుతున్న రాజ్యాంగం

» అధికారులు కీలు బొమ్మలాట లాడుతున్నారు
» నెల మామూళ్లకు ఆశపడి నేరస్థులకు కొమ్ము కాస్తున్న పోలీసులు
» కొత్త సంవత్సములో కోతి చేష్టలు చేసి కోట్లు గడిస్తున్న కొందరు
» తందాన కొడుతున్న అధికార యంత్రాంగం
» పేదోణ్ణి దోచుకునే ఈవేంట్లు... ధనంవతులు అవుతున్న దగాకోరులు
» అడిగే హక్కు ప్రజలకు లేదని రిసార్ట్ నిర్వాహకుల హెచ్చరికలు
» వత్తాసు పలుకుతున్న ప్రభుత్వ విభాగలు
» 2026 కొత్త ఏడు రోగం మరింత ముదురుతుందని సమాచారం
» జిల్లా పోలీస్ బాస్ అక్రమ రిసార్ట్స్ పై రియాక్షన్ ఏమిటని యువత సూటి ప్రశ్న..?
» పొరపాట్ల సమాచారం పోలీసు లకు చెబితే...
» అక్రమ రిసార్టల సమాచారం అందించే... యువత గొప్యతను బహిర్గతం చేసే పోలీస్ అధికారుల అంతర్యమేమిటి..?
» పోలీసులకు చెబితే న్యాయం జరగడం లేదని ఈ సారి యువత మౌనంగా ఉండాలని కొందరు, వీలు కుదిరితే తాము కూడా అస్లీల నృత్యాలు చూచేందుకు వెళ్లాలని నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం.





తెలుగు వెలుగు: (వికారాబాద్,16 డిసెంబర్)
కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా సమీపంలో కొన్ని రిసార్ట్ ల యందు మత్తు పదర్థాలు కలకలం రేపిన సంఘటనలు గతంలో జరిగాయి. తప్పుతాగి గొడవలు చేసిన వాళ్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేక పోయారు. రాజకీయ నాయకుల ప్రోత్బలంతో వికారాబాద్ పట్టణానికి సమీపంలో ఉన్న రిసార్ట్ లని గుర్తించి హైదరాబాద్ నుండి పెద్ద ఎత్తున యువత వికారాబాద్ అనంతగిరి పరిసరాల ప్రాంతాలని ఎంచుకొని నానా హంగామా సృష్టిస్తుంటారు. న్యూ ఇయర్ సందర్భంగా పోయిన ఏడాది మూడు రోడ్డు ప్రమాదాలు ఒక ఫామ్ హౌస్ లో దొమ్మి గొడవ, తప్ప తాగి రోడ్ల పై హంగామా సృష్టించి రెండు జింకలు మృతికి కారకులు అయ్యారు.ఈ సంవత్సరం ఈవెంట్లకి మైనర్స్ రాకుండా ఎలాంటి గొడవలు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. పోలీస్ ఆంక్షలు పట్టించుకోకుండా డీజే లు పెడితే గ్రామాల నుండి యువత పోలీసులకి 100 డయల్ కి ఫోన్ చేస్తే చేసిన ఫోన్ నెంబర్ ని రిసార్ట్ యజమానులకు ఇచ్చిన ఘనత వికారాబాద్ జిల్లా పోలీసులకు దక్కింది. ఈ సంవత్సరం అలా జరగకుండా ప్రశాంతంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకునేలా చూడాలని యువత సంభంధిత అధికారులను కోరుకుంటున్నారు.

మిగతాది 2లో

## రాజాసింగ్ చెప్పిందే
# నిజమైందా...!?

» తెలంగాణలో బిజెపి ఎందుకు పుంజు కో లేక పోతుంది ...
» నాయకత్వ లోపమా....?
» ప్రజలు ఎదురుచూస్తున్న
» నాయకులు ఎందుకు ఆకర్షించలేకపోతున్నారు...?



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతోంది? ఎందుకు ఆ పార్టీ నానాటికీ దిగజారుతునది. ఇదీ ప్రధాని నరేంద్ర మోడీ మదిలో సంధించిన ప్రశ్న. దీనికి బీజేపీ ఎంపీల దగ్గర సమాధానం లేకుండాపోయింది. కేవలం ఒకరిద్దరు నాయకుల మధ్య బంధీ అయిన అధికారం ఆధిపత్యం కారణంగానే తెలంగాణలో బీజేపీ నానాటికీ తీసికట్టుగా మారుతోందన్నది మెదిగిన సత్యం . ఎవరికివారు యమునా తీరు .. పెద్దలుగా మారి పార్టీ లైన్‌ను విస్మరింస్తున్నారు. దీని ఫలితంగానే ప్రజలకు చేరువ కావాల్సిన పార్టీ జారు బండిపై ప్రయోగాలు చేస్తోంది. ఈ విషయాన్ని . ఘోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ గత ఆరు నెలల క్రితమే చెప్పారు. పార్టీని సంస్కరించాల్సిన అవసరం ఉందని కూడా ఆయన చెప్పారు. అయితే ఆయన మాటలను ఎవరూ పట్టించుకోలేదు. పైగా ఆయనను బయటకు వెళ్లేలా చేశారన్న వాదన కూడా ఉంది. కానీ ప్రస్తుతం ప్రధాని వరకూ రాష్ట్ర రాజకీయాలు చేరి ప్రశ్నలు తలెత్తే దాకా రావడం వెనుక ఎవరు ఉన్నారు... అనేది ఇప్పుడు ప్రధానంగా మారింది.
వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని భావించిన పార్టీ ఆ దిశగా అడుగులు వేయడంలో తడబడుతోందన్నది.. స్పష్టంగా కనిపిస్తోంది. బండి సంజయ్ పార్టీ చీఫ్‌గా ఉన్నప్పుడు ఉన్న వేగం ఆ ఊపు రాజకీయ దూకుడు ఇప్పుడు కనిపించడంలేదు. పార్టీ అధిష్టానం చీఫ్‌ను మార్చినా తెర వెనుక సాగుతున్న ఆధిపత్య రాజకీయాలను మాత్రం తగ్గించలేకపోయింది. ఒకరంటే ఒకరికి పడదు. ఒకరి నిర్ణయాలను మరొకరు అనుసరించే పరిస్థితి కూడా లేదు. కిషన్ రెడ్డితో కొందరికి పడదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.





ఈటల రాజేందర్, బండి సంజయ్, మాధవీలత, కిషన్ రెడ్డి వంటి కొద్దిమంది మాత్రమే బీజేపీలో నాయకత్వంగా ముందుకు వస్తున్నారు. క్షేత్రస్థాయి కమిటీల ఏర్పాటు , నాయకులను సమన్వయం చేయడంలో విఫలమవడం పార్టీకి నష్టాలుగా మారుతోంది. ఈ కారణంగానే పార్టీ దెబ్బతింటోందన్న వాదన నిజమే. ఇదే విషయాన్ని అప్పుడే రాజాసింగ్ చెప్పారు. ఒక్కరికోసం పార్టీనా లేక అందరికోసం పార్టీనా అని ప్రశ్నించారు. అప్పుడు ఎవ్వరూ పట్టించుకోలేదు. ఇప్పుడు ఈ విషయం ప్రధాని దాకా చేరే వరకు నాయకులు ఏం చేశారన్నది ప్రశ్నగా మారింది.
ఇప్పటికైనా పార్టీ మార్పు వైపు గా అడుగులు వేస్తారా లేదా అనేది వేచిచూడాలి .

# ముగిసిన పంచాయితీ సమరం

- మూడు విడతల్లో ఎన్నికలు పూర్తి
- మూడో విడతలోనూ కాంగ్రెస్ ఆధిక్యం
- బలమైన ప్రతిపక్షంగా పోటీ ఇచ్చిన బీఆర్ఎస్
- 22న సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణం
- పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగించిన ఇసి




**హైదరాబాద్,డిసెంబర్ 17:**
తెలంగాణలో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుదారులు పైచేయి సాధించారు. మొత్తం 4,158 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి ఆధిక్యాన్ని చాటారు. భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాల్‌పల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగర్ కర్నూల్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, కామారెడ్డి, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. రాత్రి 7 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలతో కలిపి 1564, భారత రాష్ట్ర సమితి 756, భాజపా 134, ఇతరులు 339 సర్పంచ్ స్థానాల్లో గెలుపొందారు. మూడో దశ ఎన్నికల కోసం 182 మండలాల్లో మొత్తం 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడగా... అందులో 11 సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు.

మిగతాద్ది 2 లో

# స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం
» హైకోర్టులో సవాల్ చేస్తాం: బీఆర్ఎస్



**హైదరాబాద్,డిసెంబర్ 17:**
ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని, ఆయన నిర్ణయంపై హైకోర్టుకు వెళ్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కె.సంజయ్ తెలిపారు. ఇది స్పీకర్ నిర్ణయం కాదని, జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నిర్ణయమని విమర్శించారు.

2లో..



మిగతాది 2లో

## సర్పంచ్ ఎన్నికల్లో
# కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి

» గ్రామపాలన పడకేయడంతో ఓటుతో సమాధానం
» తూప్రాన్ మండల సర్పంచ్‌లోతో హరీష్ రావు

**సిద్దిపేట,డిసెంబర్17:**
గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపు యార్డులు అన్నీ మూలకు పడ్డాయని తెలిపారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని అన్నారు.బుధవారం నాడు గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలనికి చెందిన పలువురు సర్పంచ్‌లను హరీష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని... ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందన్నారు.

2లో..

# స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

» ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు
» తెల్లం, బండ్ల, గూడెం, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి బీఆర్ఎస్ సభ్యులే
» అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ సంచలన తీర్పు

2లో..



**హైదరాబాద్,డిసెంబర్ 17 :**
ఎమ్మెల్యేలు పార్టీ మారానడానికి ఎలాంటి ఆధారాలు లేవు.. అందువల్ల వారిని అనర్హులుగా ప్రకటించలేమని తెలంగాణ తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పష్టం చేశారు.



మిగతాది 2లో

## పంచాయితీ ఎన్నికల్లో సింబల్ ఉంటే దుమ్ము రేగేది

» రెండేళ్లలోనే ఈ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత
» గెలిచిన సర్పంచ్‌ల సన్మానంలో » మాజీమంత్రి శ్రీనివాసగౌడ్



## జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్

- గడువును 19 వరనకు పొడిగించిన హైకోర్టు
- జనాభా సంఖ్య, మ్యాపులను డొమైన్‌లో ఉంచాలని ఆదేశం




## వృద్ధి లక్ష్యాన్ని 17.11
# శాతంగా పెట్టుకున్నాం

- 17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుదల
- లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ తదితర రంగాల్లో ప్రగతి సాధించాలి
- కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు నాయుడు సూచన

**అమరావతి,డిసెంబర్17 :**
వ్యవసాయం, ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లలో సాధించిన త్రైమాసిక ఫలితాలపై పరీక్షలు రాసిన విద్యార్థిలా ఎదురు చూస్తానని.. దీనికి అనుగుణంగానే అధికారులు పని చేయాలని, లక్ష్యాలను చేరుకోవాలని సిఎం చంద్రబాబు కలెక్టర్లకు సూచనలు చేశారు. గడిచిన రెండు త్రైమాసికాల్లో మెరుగైన ఫలితాలను సాధించగలిగామన్నారు. ఈసారి వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నామని.. మొత్తం 17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 5వ కలెక్టర్ల సమావేశం కొనసాగుతోంది. వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై ఉన్నతాధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ సహా వేర్వేరు రంగాల్లో ఈ ప్రగతిని సాధించాలని కలెక్టర్లకు తెలియజేశారు.

మిగతాది 2లో

# వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నాం

మొదటి పేజీ తరువాయి

వ్యవసాయ రంగం ఎప్పుడూ డిమాండ్ డ్రివెన్‌గా ఉండాలన్నారు. జీఎస్డీపీ సాధనలో ప్రణాళిక అత్యంత కీలకమని... జిల్లా స్థాయిలో పక్కా ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. అందుకే అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా కొన్ని ప్రాంతాలకు చేయూత ఇస్తున్నామని చెప్పారు. ప్రతీ యూనిట్, ప్రతీ శాఖలో సామర్ద్యాలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నా మన్నారు. వచ్చే కలెక్టర్ల సదస్సుకు ప్రగతిలో, కలెక్టర్లు, ఉన్నతాధికారుల పనితీరులో క్వాంటం ఇంప్రూవ్మెంట్ కనిపించాలని తెలిపారు. పశుగ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయలని అన్నారు. గతంలో తెలంగాణతో పోటా పోటీగా ఉండేవాళ్లమని.. గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ఏపీ దక్షిణ భారతదేశంలో చివరి స్థానానికి చేరిందన్నారు. దీన్ని తిరిగి గేరప్ చేయాలని.. అగ్ర స్థానానికి చేరాలని చెప్పుకొచ్చారు. 2024 తర్వాత జీఎస్డీపీ కాస్తంత మెరుగైందన్నారు. వ్యవసాయ రంగంపై బాగా ఫోకస్ పెట్టాలని తెలిపారు. వ్యవసాయ రంగంలో ఎంత చేస్తున్నా... ఇంకా మిగిలే ఉంటుందని అన్నారు. మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ బలోపేతం చేయాలని సీఎం తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు మన ఉత్పత్తులను పంపేలా చేయగలిగితే వ్యవసాయ రంగం సుస్థిరత సాధిస్తుందని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయిలో పంటలు పండించాలని అన్నారు. ఉద్యాన రంగంలో కూడా భారీ ఎత్తున పెట్టుబడులు రావాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. బీ ఖరీఫ్ రబీ మూడు సీజన్లు స్వల్ప కాలిక, ఐదేళ్ల కాలానికి మధ్య, 10 -15 ఏళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికల్ని తయారు చేసుకోవాలని ఆదేశించారు. డిమాండ్ డ్రివెన్ పంటలు, వాటర్ సెక్యూరిటీ, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్ లాంటి పదిసూత్రాలను ఇంటిగ్రేట్ చేసుకోవాలన్నారు. హార్టికల్చర్ విషయంలో ఏపీ నెంబర్ 1 ఉన్నామన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో పూర్వోదయ కింద అభివృద్ధి ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. 2047కు ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఏ ఒక్కరు వెనుకపడినా లక్ష్యాలను చేరుకోవటం కష్టతరం అవుతుందని తెలిపారు. గేట్స్ ఫౌండేషన్, అగ్రివాచ్ లాంటి సంస్థల సేవలను వినియోగించుకుని రైతులకు లాభసాటిగా ఉండేలా చర్యలు తీసుకోవాని సమావేశంలో వెల్లడించారు.దేశీయంగా, అంతర్జాతీయ మార్కెట్లకు పంపేలా చర్యలు ఉండాలన్నారు. 60–70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు కూడా ఈ ఉద్యాన పంటల రంగంలో రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాణ్యమైన ఉత్పత్తులను పండించేలా రైతులకు అవగాహన చైతన్యం కల్పించాలని అన్నారు. సేవల రంగంలో పర్యాటకం కూడా కీలకమని స్పష్టం చేశారు. బాపట్లలోని సూర్యలంక లాంటి బీచ్‌ల వద్ద ప్రముఖ బ్రాండ్లు వచ్చేలా చూడాలని కలెక్టర్లకు సీఎం

చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో చేసుకున్న ఒప్పందాలను గ్రౌండ్ చేసుకునేలా భూ కేటాయింపులు చేసుకోవాలని మంత్రి లోకేష్ అన్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు దీనిపై దృష్టి పెట్టాలన్నారు. ఐటీ, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ మంత్రులంతా దీనిపై ప్రత్యేక దృష్టితో ఉన్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి

మొదటి పేజీ తరువాయి

మొదటి దఫా ఫలితాలు చూసి షాక్ అయ్యారని.. రెండో దఫా ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. ఇక ఈ రాత్రి వచ్చే మూడో దశ ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీనీ నిరాశపరచక తప్పదని అన్నారు. ఈ ఓటమి భయంతోనే ఇప్పుడు డబ్బు సంచులు పట్టుకొని హైదరాబాద్ నుంచి బయలుదేరారని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఢిల్లీలో అవార్డులు ఇస్తే తెలంగాణ పల్లెల పేర్లు లేకుండా జాబితా ఉండేది కాదని.. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో తెలంగాణకు ఒక్క అవార్డు కూడా రాలేదని అన్నారు. పల్లెలు అపరిశుభ్రంగా మారాయని... కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. నాడు కేసీఆర్ ప్రతి నెలా పల్లెలకు నిధులు విడుదల చేసేవారని.. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను మాజీ మంత్రి హెచ్చరించారు. దాడులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.బిఆర్ఎస్‌లో గెలిచిన వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకోవాలని చూసినా కుదరదన్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని గుర్తుంచుకోవాలని..వారు బెదిరింపులకు లొంగరని స్పష్టం చేశారు. దేశం వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా వెళ్తోందని.. బహుశా మరో ఆరు నెలల్లోనో ఏడాదిలోనో ఎన్నికలు రావచ్చని చెప్పుకొచ్చారు. రెండేళ్లలో కచ్చితంగా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని... మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గెలిచిన సర్పంచులంతా ధైర్యంగా ఉండాలని.. మళ్ళీ గ్రామాలకు మంచి రోజులు వస్తాయని... అభివృద్ధి పథంలో గ్రామాలన్నీ ప్రయాణిస్తాయని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

# స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం ప్రకటించారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గరువారం తీర్పు వెలువడనుంది. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ లు తమ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్..బుధవారం ఐదుగురు ఎమ్మెల్యేల కేసులో తీర్పును వెలువరించారు.పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు. ఇక, మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది. వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారింది.

# స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం

మొదటి పేజీ తరువాయి

స్పీకర్‌ను ముఖ్యమంత్రి ఇబ్బంది పెడుతున్నారని సంజయ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నుంచి ఎప్పుడో జడ్జిమెంట్ వచ్చిందని, ఆర్డర్ కాపీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచి వచ్చిందని సంజయ్ విమర్శించారు. ట్రెజరీ బెంచ్‌కి టాయిలెట్ దగ్గరగా ఉంటుందని కాంగ్రెస్ వాళ్ళ పక్కన కూర్చున్నామని తమ ఎమ్మెల్యేలు చెబుతున్నారని సంజయ్ అన్నారు. 'మా వాదనలు పట్టించుకోకుండా ఏకపక్షంగా తీర్పునిచ్చారు. స్పీకర్ తీరు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంది. తీర్పు కాపీని అధ్యయనం చేసి హైకోర్టుకు వెళ్తామ'ని సంజయ్ తెలిపారు. ట్రిబ్యునల్ చైర్మన్ గా ఉన్న స్పీకర్ తీర్పును వ్యతిరేకిస్తున్నామని, స్పీకర్ రాజ్యాంగానికి, చట్టానికి లోబడి ఉండాలని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. స్పీకర్ పూర్తిగా విఫలమయ్యారని, స్పీకర్ తీర్పుపై జనాలు నవ్వుకుంటున్నారని, వ్యవస్థలపై ఉన్న నమ్మకం పోయిందని అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే ఉప ఎన్నికలు వస్తాయా అని సీఎం అన్నారని, తాజాగా స్పీకర్ జడ్జిమెంట్ కూడా సీఎం మాటలలాగానే ఉందని విమర్శించారు.

# జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్

మొదటి పేజీ తరువాయి

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్ పక్రియపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 17తో ముగిసే అభ్యంతరాల సమర్పణ గడువును మరో రెండు రోజులు అంటే డిసెంబర్ 19 వరకు పొడిగిస్తూ ఆదేశించింది. పిటిషనర్ల న్యాయవాదులు మూడు రోజులు పొడిగించాలని కోరగా, డెడ్‌లైన్ దగ్గరపడటంతో రెండు రోజులు సరిపోతాయని హైకోర్టు పేర్కొంది. అదనంగా, వార్డుల వారీగా జనాభా సంఖ్యతో పాటు మ్యాప్‌లను 24 గంటల్లోపు పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని జీహెచ్ఎంసీకి ఆదేశించింది. ఇది ప్రజలు అభ్యంతరాలు సమర్పించడానికి సహాయపడుతుందని కోర్టు అభిప్రాయపడింది. సెన్సస్ కమిషనర్ ఇచ్చిన డిసెంబర్ 31 డెడ్‌లైన్ గురించి అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించి 150 నుంచి 300 వార్డులకు పెంచుతూ డిసెంబర్ 9న ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అయింది. దీనిపై వెల్లువలా అభ్యంతరాలు వస్తున్న నేపథ్యంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. పక్రియలో పారదర్శకత లేకపోవడం, సరిహద్దులు అశాస్త్రీయంగా ఉండటం వంటి ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆదేశాలతో డీలిమిటేషన్ పక్రియ మరింత పారదర్శకంగా సాగే అవకాశం ఉంది. ప్రజలు తమ అభ్యంతరాలు సమర్పించుకోవడానికి అదనపు సమయం లభించింది. ముఖ్యంగా అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంట్ స్థానాలు, మున్సిపల్ వార్డులు వంటి ఎన్నికల యూనిట్ల సరిహద్దులను జనాభా మార్పుల ఆధారంగా సర్దుబాటు చేయడం చేస్తారు. జనాభా పెరిగితే లేదా తగ్గితే, ప్రతి ఎన్నికల ప్రాంతంలో ఓటర్ల సంఖ్య సమానంగా ఉండేలా చూడటం,ఒక వార్డులో జనాభా చాలా పెరిగితే, దాన్ని రెండు వార్డులుగా విభజించి సరిహద్దులు మార్చడం చేస్తారు.

# పంచాయితీ ఎన్నికల్లో సింబల్ ఉంటే దుమ్ము రేగేది

మొదటి పేజీ తరువాయి

రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఈ ప్రభుత్వంతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని మండిపడ్డారు. బుధవారం మహబూబ్‌నగర్‌లో పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, వార్డు మెంబర్లను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన సన్మానించారు. అనంతరం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు కాంగ్రెస్ పార్టీ ఒకటి, రెండు మించి సర్పంచ్ స్థానాలను గెలవ లేదన్నారు. తమ పార్టీ అభ్యర్థులకు సింబల్ ఉంటే అధిక స్థానాలు కైవసం చేసుకునే వాళ్లమని చెప్పారు. గ్రామాలకు వచ్చే నిధులు ఎవ్వరు ఆపలేరని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఓటమి పాలయ్యే సరికి.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు బెదిరింపులకు దిగారన్నారు. ఎమ్మెల్యేలు చెప్పే మాటలు అబద్ధమని పేర్కొన్నారు.

రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ సర్పంచ్‌లు గెలుపొందిన గ్రామాలకు నిధులు ఇవ్వకుండా ఆ ఊర్లోకి ఎమ్మెల్యేలు అడుగు పెట్టగలరా? అంటూ ప్రశ్నించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్ సత్తా చాటాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. గెలిచే అభ్యర్థులను బరిలో నిలబెట్టి కలిసికట్టుగా పని చేద్దామని పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ జిల్లాకు రెండేళ్లలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదంటూ పెదవి విరిచారు. మన జిల్లాకు అన్నం పెట్టేది పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్ట్ అని గుర్తు చేశారు. గత రెండేళ్లుగా ఈ ప్రాజెక్టును నిలిపేశావరంటూ రేవంత్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు.ఈ సన్మాన సభకు భారీ ఎత్తున కేడర్ రావడం బట్టి చూస్తే.. బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం రాబోతుందనడానికి ఇదే నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సభకు వచ్చిన క్యాడర్‌ను చూస్తే.. తన కడుపు నిండిపోయిందని చెప్పారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన వార్డు మెంబర్లు, సర్పంచ్‌లకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఓటమి పాలైన అభ్యర్థులు ఎవ్వరూ బాధపడ వద్దంటూ సూచించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక మీరే సర్పంచ్‌లుగా ఉంటారన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎవ్వరు సంతోషంగా లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను ముఖ్యమంత్రి అవుతానంటే.. జిల్లాలోని మొత్తం 12 స్థానాలను నుంచి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారని గుర్తు చేశారు. కానీ ఈ జిల్లాకు సీఎం

రేవంత్ చేసిందేమీ లేదన్నారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్ట్ ముందుకు కదలడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో పని చేసినట్టుగానే అసెంబ్లీ ఎన్నికల్లో పని చేయాల్సి ఉందంటూ కేడర్‌కు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి అన్ని విధాలా కృషి చేద్దామని పార్టీ నేతలకు ఆయన సూచించారు.

# ముగిసిన పంచాయితీ సమరం

మొదటి పేజీ తరువాయి

394 పదవులు ఏకగ్రీవమయ్యాయి. రెండు పంచాయితీల్లో ఎన్నికలపై న్యాయస్థానం స్టే విధించింది. మిగిలిన 3,752 సర్పంచి పదవులకు బుధవారం పోలింగ్ జరిగింది. ఉదయం 7నుంచి 1 గంటవరకు పోలింగ్ జరగగా, 2 గంటల నుంచి కౌంటింగ్ మొదలు పెట్టారు. పలు గ్రామాల్లో ఇంకా కౌంటింగ్ కొనసాగుతోంది. మూడు దశలతో పంచాయితీ సమరం ముగిసింది. గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. ఈ నెల 22న సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ప్రమాణం చేస్తారు. దీంతో గ్రామాల్లో పాలన ప్రారంభం కానుంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మూడో దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ పక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్, మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. గడువు ముగిసే సమయానికి క్యూలైన్‌లో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,752 సర్పంచ్ స్థానాలకు, 28,410 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అయితే.. మధ్యాహ్నం 1 గంటల వరకు 80.78శాతం పోలింగ్ నమోదయ్యింది. సర్పంచ్ ఎన్నిక ఫలితాలను అధికారికంగా ప్రకటించిన వెంటనే, తదుపరి పక్రియగా ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించారు. సర్పంచ్ ఫలితం తేలిన తర్వాత, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారి సమక్షంలో ఉప సర్పంచ్ ఎన్నికను పూర్తి చేసారు. మెజారిటీ గ్రామాల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి.

# ఢిల్లీలోనే సిఎం రేవంత్ మకాం

మొదటి పేజీ తరువాయి

ఇక మంగళవారంనాడు సోనియాగాంధీ, ఇద్దరు కేంద్ర మంత్రులతో కూడా సమావేశమయ్యారు. అంతవరకు బాగానే ఉన్నా? సీఎం ఇన్ని రోజులు ఢిల్లీలో ఉండటం మీదనే రకరకాల అనుమానాలు, చర్చలు వస్తున్నాయి. వాస్తవానికి సోమవారం ఉదయమే ఆయన హైదరాబాద్ తిరిగి వస్తారని అంతా భావించారు. అలా కాకుండా మూడు రోజులు ఢిల్లీలో మకాం వేశారంటే?ఏదో జరిగిపోతోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే రాహుల్ కూడా అక్కడ లేడు. ఆయన జర్మనీ పర్యటనకు వెళ్లారు. సీఎం ఢిల్లీ టూర్‌కు ముందే మాట్లాడిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణకు కసరత్తు జరుగుతోందని ప్రకటించారు. దీంతో ఆ విషయమై సీరియస్‌గా వర్కౌట్ చేయడం కోసమే ముఖ్యమంత్రి ఇన్నాళ్ళు ఢిల్లీలో ఉన్నారా అన్నది కూడా అనుమానమే. ఇదే అయితే రాహుల్ ఉంటేనే ఇది ముందుకు సాగుతుంది. అదే సమయంలో మరిన్ని అనుమానాలు కూడా ఉన్నాయి . హైదరాబాద్ రవీంద్రభారతిలో సోమవారం నాడు దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ జరిగింది. ఆ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నట్టు చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల దాకా ఇదే మాట వినిపించింది. ఎస్పీ బాలు విగ్రహాన్ని సీఎం ఆవిష్కరిస్తారని అనుకున్నా కానీ జరగలేదు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో సీఎం రాకపోవడానికి.. ఢిల్లీ మీటింగ్స్‌కు మించిన ప్రత్యేక కారణాలు వేరే ఉన్నాయా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో పెట్టడాన్ని వ్యతిరేకించారు కొందరు తెలంగాణ కవులు. రాష్ట్ర గీతంగా ఉన్న జయ జయ జయహే తెలంగాణ పాటను అప్పట్లో పాడటానికి ఎస్పీబీ నిరాకరించారని, అలాంటి గాయకుడి విగ్రహం ఇక్కడ ఎందుకంటూ.. పృథ్వీ లాంటి తెలంగాణా ఉద్యమకారులు అభ్యంతరం చెప్పారు. ఇది మెల్లిగా పెరిగి వివాదాస్పద స్థాయికి చేరుకుంది. అందుకే ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ విగ్రహావిష్కరణకు డుమ్మా కొట్టారన్నది కొందరి విశ్లేషణ. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి శ్రీధర్ బాబును పంపించి తాను మాత్రం కావాలనే ఢిల్లీలో పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రులతో షెడ్యూల్ పెట్టుకున్నారని అనుమానించే వాళ్ళు సైతం ఉన్నారు. మంగళవారంనాడు ఢిల్లీలో బిజీ షెడ్యూల్‌లోనే ఉన్నారు సీఎం. పార్టీ పెద్ద సోనియాగాంధీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించమని విజ్ఞప్తి చేశారు. మొత్తం 105 స్కూల్స్ పెట్టాలనుకుంటున్నందున వీటి కోసం తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం నుంచి మినహాయించాలని నిర్మలను కోరారు సీఎం. తర్వాత కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర

ప్రధాన్‌ను కలిసి రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల భూమిని గుర్తించామని చెప్పారు. అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని కూడా వివరించారు. ఇకపోతే బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు వచ్చారు. ఆమెకు డిప్యూటి సిఎం భట్టి స్వాగతం పలికారు. షెడ్యూల్ ప్రకారం సిఎం రేవంత్ రెడ్డి స్వాగతించాలి. కానీ ఢిల్లీలోనే ఉండిపోవడంతో రాలేకపోయారు. ఎవరి అనుమానాలు ఎలా ఉన్నా.. ఈ మూడ్రోజులు అక్కడే ఎందుకు మకాం వేశారన్న దానిపై అనుమానాలు కలుగుతూనే ఉన్నాయి.

## గన్నవరంలో భారీగా గంజాయి పట్టివేత

రాష్ట్రంలో గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటున్నా..మార్పు కనిపించడం లేదు.. గంజాయి రహిత రాష్ట్రంగా మార్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్న పోలీసుకలు మాఫియా సవాల్ విసురుతోంది. . పోలీసులు ఎక్కడిక్కడ తనిఖీలు నిర్వహించి గంజాయిని తరలించే ముఠాను అడ్డుకుని అరెస్టులు చేస్తున్నారు. తాజాగా గన్నవరంలో గంజాయి అక్రమ రవాణాను పోలీసులు అడ్డుకుని భారీగా గంజాయిని సీజ్ చేశారు. కృష్ణా జిల్లాలో భారీగా గంజాయి పట్టుబడింది. గన్నవరంలోని బీబీ గూడెం అండర్ పాస్ వద్ద పోలీసులు బుధవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అక్రమంగా గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించి వెంటనే అడ్డుకున్నారు. దాదాపు 112 కేజీల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. గంజాయిని అక్రమంగా తరలిస్తున్న మహారాష్ట్ర పూణెలికు చెందిన దీపక్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఉల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు పూర్వాపరాలను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వివరించారు. సాధారణ వాహన తనిఖీల్లో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకున్నామని ఎస్పీ తెలిపారు. పెనమలూరులో కూడా గంజాయి ప్యాకెట్లు పార్సిల్ చేస్తున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ విద్యాసాగర్ వెల్లడించారు.

## ఢిల్లీ కాలుష్యంపై మరోమారు సుప్రీం సీరియస్

దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం ముప్పు తిప్పలు పెడుతోంది. స్వచ్ఛమైన గాలి లేక నరకయాతన పడుతున్నారు. బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. నగర వాసులు ఆందోళనలు చేపడుతున్నారు. ఇంకోవైపు పార్లమెంట్ వేదికగా విపక్ష నాయకులు కూడా పోరాటం చేస్తున్నారు. అయినా కూడా సమస్యకు పరిష్కారం దొరకడం లేదు. తాజాగా ఈ వ్యవహారంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కూడా సీరియస్ అయింది. కాలుష్యాన్ని నియంత్రించడానికి అధికారులు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు పూర్తిగా విఫలమయ్యాయంటూ మందలించింది. టోల్ ప్లాజాల దగ్గర ట్రాఫిక్ రద్దీ, పెరుగుతున్న వాయు కాలుష్యానికి తీవ్రమైన ఆందోళన కలిగించే అంశాలుగా పేర్కొంది. తక్షణమే టోల్ ప్లాజాలను మూసేయాలని ఆదేశించింది. తాత్కాలిక నష్టాలను పౌర సంస్థతో భర్తీ చేసుకోవచ్చని సూచించింది. కాలుష్య నియంత్రణ కోసం తాత్కాలిక లేదా స్వల్ప కాలిక చర్యలు కాకుండా దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం అని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వం పాఠశాలలను మూసివేయడం, ఆన్‌లైన్ తరగతులను అనుమతించడంపై సవాళ్ల సహా పిల్లలపై కాలుష్యం ప్రభావంపై దాఖలైన పిటిషన్లను విచారించిన కోర్టు.. జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది.

# చట్టం అధికార యంత్రాంగానికి చుట్టం

గున్నాల అనిల్ రెడ్డి
తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి
శేరిలింగంపల్లి

- కోర్టు లా ఆదేశాలను బేకాతరు...
- చట్టాలు ఏమయ్యాయి వారికి చుట్టాలు అయ్యాయా..!?
- అవినీతిలో బంది అయ్యిందా...? నాటి అధికారాలు ఎక్కడికి పోయాయి...?
- పాలకుల సంకన చేరింద...
- బిల్డర్లకు కొమ్ము కాస్తున్న అధికార యంత్రాంగం
- తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శనంగా నిలుస్తున్న శేరిలింగంపల్లి ...
- జిహెచ్ఎంసి యంత్రాంగం పని తీరు
- జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి అధికారులకు ఇవ్వాలి ఉత్తమ భిరుదు...!

భారత రాజ్యాంగం దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ప్రజలకు రక్షణ, న్యాయం సమానంగా అంధించాలని ప్రాథమిక హక్కులు, విధులు, బాధ్యతలను కలిగిఉంటారని ఉద్భోదిస్తుంది. అధికారం చేపట్టిన రాజకీయ పార్టీలు వారి-వారి పార్టీలు/వ్యక్తులు స్వంత ఎజెండాలను అమలు పరుస్తూ హుకూమత్ చెలయిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేరు - వేరు పార్టీలు అధికారం లో కొనసాగుతున్న సందర్భాల్లో ఆధిపత్య పోరు మరి దారుణంగా మారుతుంది. అజమాహిషి కోసం ప్రజలకు లాభ - నష్టాలను గాలికి వదిలేసి వ్యక్తిగత స్వార్థంతో పనిచేస్తూ ప్రజాధనాన్ని కొల్లగొడుతూ... అధికారాన్ని చెలయిస్తారు. యధా రాజా - తదా ప్రజా అన్నట్లు పాత సామెత కు కాలం చెల్లిపోయింది. నాయకులు అడ్డ దారులు తొక్కుతే - అధికారులు లంచాలు భోక్కుతున్న కొత్త నానుడి వచ్చింది.

వికారం - పనులు నాయకుల కను సైయిగల్లో జిహెచ్ఎంసి అధికారులు చేతివాటం ప్రధర్షిస్తూ... అయ్యప్ప సొసైటీలో , జీవి కాలనీ, మియాపూర్ ప్రశాంత్ నగర్, రాఘవేంద్ర కాలనీ, బి కే ఎంక్లేవ్, గోకుల్ ప్లాట్స్, శ్రీరామ్ నగర్, 1,2,3 బ్లాక్ లలో , హుడా నల్లగండ, ప్రభు పాద, సర్వే ఆఫ్ ఇండియా సొసైటీ (తాండ, ) సుదర్శన్ నగర్, గోకుల్ ప్లాట్స్ , మాతృశ్రీ నగర్ , మయూరి నగర్ ,లలో బిల్డర్లు అధికారులను ప్రజాప్రతినిధులను తమ గుప్పిట్లో పెట్టుకుని అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఈ బిల్డర్ లకి నిబంధనలు ఉండవు, వారికి అనుమతులు ఉండవు , 10 అంతస్తుల వరకు నిర్మాణం చేపట్టిన వారి జోలికి వెళ్లరు. చట్టాలు ఏమయ్యాయి వారికి చుట్టాలు అయ్యాయా..!? అవినీతిలో బంది అయ్యిందా...? నాటి అధికారాలు ఎక్కడికి పోయాయి...? పాలకుల సంకన చేరాయా అని స్వచ్ఛంద సంస్థలు, కాలనీలా సంక్షేమ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాల నుండి కోర్టులో కేసు కొనసాగుతున్న నిర్మాణలు కూల్చి వేస్తామని నోటీసు జరిచేశారు. అవి నోటీసుల వరకే పరిమితమవుతున్నాయి. కాగితాల వరకే మిగిలిపోతున్నాయి. స్వచ్ఛంద సంస్థలు, కాలనీల సంక్షేమ సంఘాలు సమావేశం నిర్వహించి మరో సారి కోర్టుకు తాజా పరిస్థితులను వివరించాలని నిర్ణయం తీసుకున్నారనీ తెలిసింది. నిర్మాణం చేపట్టెందుకు బిల్డర్ ల వద్ద డబ్బులు తీసుకొని జిహెచ్ఎంసి అధికారులు సహాయం చేస్తున్నట్లు హిందూ సంఘాలు ఆరోపణలు చేస్తున్నాయి. మొక్కుబడిగా నిర్మాణం ఆపాలంటూ నోటీసు అతికించారు. నిరంతరంగా పనులు కొనసాగుతున్న అధికారులు కిమ్మనకుండా ఉండటం పరిపాటిగా మారింది.

జిహెచ్ఎంసి యంత్రాంగం మాయాజాలం



జె వి కాలనీ శేరిలింగంపల్లి



సర్వే ఆఫ్ ఇండియా మాదాపూర్



సుదర్శన్ నగర్ లో



నల్లగండ్ల



విద్యుత్ వైర్లకు ఆనుకుని ఉన్న ప్రమాదకరమైన నిర్మాణం
కృషినగర్

## ప్రశాంతంలో అశాంతి...

శేర్లింగంపల్లి నియోజకవర్గంలో ప్రధానంగా సర్కిల్లో కమిషనర్లు ఏమి పరిశీలిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏ గల్లీలో చూసిన ప్రభుత్వ స్థలాలలో వివాదాస్పద స్థలాలలో నిర్మాణాలు నింగికి ఎగుస్తున్నప్పటికీ వాటికి ఏమిరా అనుమతులు ఉన్నాయో కనీసం పరిశీలిస్తున్నారా అంటూ మండిపడుతున్నారు. నోటీసులు ఇచ్చాం తమ పని అయిపోయింది అంటూ టౌన్ ప్లానింగ్ అధికారులు చేతులెత్తిస్తున్నారు. సుదర్శన్ నగర్, ప్రభుపాద, జె వి కాలనీ. అడ్డగోలుగా నిర్మాణాలు జరుగుతున్న అధికారులు ఏం చేస్తున్నట్లు అని విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి యంత్రాంగం మాయాజాలం ఇంతింత కాదయా ఒకే పట్టణంలో రెండు విధాలుగా వ్యవహరిస్తూ... పట్టణ ప్రజలను నిలువు దోపిడీ చేస్తోందని, పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. భారత అత్యున్నత న్యాయస్థానంలో అంశం కోర్టు ఆధీనంలో కొనసాగుతున్న ప్రైవేట్ సర్వే నంబర్ అంటూ ఇటీవల ప్రశాంత్ నగర్ లో అనుమతులు ఇవ్వడం .... ప్రభుపాద , గోకుల్ ప్లాట్, అయ్యప్ప సొసైటీ , సర్వే ఆఫ్ ఇండియా లో ఇవ్వడం లేని కబోదిలా టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహారం చూస్తుంటే ముచ్చటేస్తుంది. దాదాపు 30 ఏళ్లు గా సుప్రీంకోర్టులో ఈ స్థలలు వివాదం కొనసాగుతుంది. ఇప్పటివరకు ఆ కోర్టులే ప్రభుత్వాన్నిదా.... ప్రైవేట్ వ్యక్తులదా తేల్చలేని స్థితిలో ఉండగా.... అధికారులు మాత్రం వాటికి అనుమతులు ఇచ్చి చేతులు దుల్పేసుకోవడం హాస్యస్పదంగా ఉంది.... సమస్యలో తల దూర్చడం పట్టణంలోని జరుగుతున్న డబ్బులు తీసుకుని పనులు కొనసాగించడం అధికారుల చేతివాటానికి నిదర్శనం అని సాక్షాధారాలు ఋజువు చేస్తున్నాయి.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అక్రమ నిర్మాణాలపై ఈ విషయంలో చొరవ చూపి విచారణ చేపడితే అసలు విషయం బయటపడుతుందని పలువురు కాలనీలా నివాసులు పేర్కొంటున్నారు.

# కేసీఆర్ కోసమే క్యాడర్ ఎదురుచూపులు - టైం వచ్చేసిందా?



కేసీఆర్ ఫీల్డ్ లోకి వచ్చేదాకే కాంగ్రెస్ నేతల కుప్పిగంతులు ..ఒక్క సారి కేసీఆర్ గ్రౌండ్ లోకి వస్తే వార్ వన్ సైడే" అని భారత రాష్ట్ర సమితి నేతలు, కార్యకర్తలు తరచూ అధికార పార్టీకి హెచ్చరికలు జారీ చేస్తూ ఉంటారు. స్వయంగా కేటీఆర్ కూడా.. త్వరలో టైగర్ వస్తుందని అప్పుడు ఇప్పుడు తోక జాడిస్తున్న వారంతా పారిపోతారని చెబుతూ ఉంటారు. అయితే కేసీఆర్ ఎప్పుడు మళ్లీ ఫీల్డులోకి వస్తారన్నది మాత్రం పెద్ద క్వశ్చన్ మార్క్ గానే ఉంది. రెండేళ్లు ముగిసిపోయాయి. ఇప్పుడు కేసీఆర్ అనూహ్యంగా ఎల్పీ మీటింగ్‌కు పిలుపునిచ్చారు. 19న తెలంగాణ భవన్‌కు కేసీఆర్ వస్తున్నారు.

### జల ఖడ్గాన్ని అందుకుని వస్తున్న కేసీఆర్

కేసీఆర్ ఎల్పీ మీటింగ్ అజెండా ఏమిటో చాలా స్పష్టంగా చెప్పారు. రెండేళ్లుగా నీటి హక్కుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని .. పొరుగు రాష్ట్రాల కు హక్కులు ధారబోస్తున్నారని బీఆర్ఎస్ అంటోంది. అదే సమయంలో బీఆర్ఎస్ చేపట్టిన ప్రాజెక్టుల్ని కూడా ఎక్కడిక్కడ ఆపేశారని ఇది తెలంగాణ రైతాంగానికి తీవ్రంగా అన్యాయ చేయడమేనని కేసీఆర్ అంటున్నారు. రైతుల్ని కదిలించే అస్త్రం నీరు. తెలంగాణ ఉద్యమం ఊపందుకోవడానికి ఉపయోగపడిన ఆయుధాల్లో నీరు ఒకటి. ఇప్పుడు అదే ఆయుధంగా కేసీఆర్ అడుగు పెడుతున్నారు.

### దిశానిర్దేశమే చేస్తారా?. తాను ముందుండి కార్యాచరణ ప్రకటిస్తారా?

అయితే బీఆర్ఎస్ పార్టీలో, నేతల్లో, కార్యకర్తల్లో ఓ సందేహం ఉంది. కేసీఆర్ ఎల్పీ మీటింగ్ పెట్టింగ్ పెడతారు. ప్రజల్లోకి వెళ్లే కార్యాచరణ ఖరారు చేస్తారు. కానీ నాయకత్వం వహిస్తారా అన్నదే ఆ సందేహం. కేటీఆర్ సమర్థంగా పార్టీని నడిపిస్తున్నారు. కానీ కేసీఆర్ నాయకత్వం అంటే వచ్చే ఊపు వేరు. అలాంటి ఊపుని ఇప్పుడు క్యాడర్ కోరుకుంటున్నారు. పంచాయతీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి సంతృప్తికరమైన ఫలితాలు సాధించింది. ఇప్పుడు మరింత ఉత్సాహంగా ప్రజల్లోకి వెళ్లాలంటే.. కేసీఆర్ గ్రౌండ్ లోకి రావాలని కోరుకుంటున్నారు. కేసీఆర్ కు అలాంటి ఆలోచన ఉందా లేదా అన్నదే ఇంకా స్పష్టత లేదు.

### కేసీఆర్ రెగ్యులర్ రాజకీయాలు చేస్తే బీఆర్ఎస్ దూకుడే !

కేసీఆర్ కు ఆరోగ్యం బాగోలేదన్న ప్రచారం జరుగుతోంది. కొంత కాలంగా ఆయన బలహీనంగా ఉంటున్నారు. ఆయన ఆరోగ్యంపై పెద్దగా చర్చ జరగకూడదని కేటీఆర్ కోరుకుంటున్నారు . అందుకే రేవంత్ రెడ్డి కేసీఆర్ ఆరోగ్యం బాగోలేదని చెబుతున్నా ఆయన స్పందించడం లేదు. కేసీఆర్ ఫీల్డులోకి వచ్చి అన్ని సందేహాలకు ఒకే సారి సమాధానాలిస్తారని .. అది కూడా మాటలతో కాకుండా.. తన యాక్టివ్ పాలిటిక్స్ ద్వారానేనని కేటీఆర్ భావిస్తున్నారు. కేసీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి ఖచ్చితంగా బయటకు వస్తారు. అది ఎప్పుడనేది 19వ తేదీన క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# బీబీసీపై ట్రంప్ రూ.90వేల కోట్ల దావా




అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బ్రిటిష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్‌ను దివాలా తీయించారని ప్లాన్ చేస్తున్నారు. తాను మాట్లాడిన వీడియోను ట్విస్ట్ చేశారని ఏకంగా రూ. 90వేల కోట్లకు దావా వేశారు. ఇప్పటికే ఆ విషయంలో బీబీసీ క్షమాపణలు చెప్పింది. కారణమైన ఉద్యోగుల్ని తొలగించింది. అయినాసరే ట్రంప్ కు ఇదో ఆదాయవనరుగా కనిపించింది. దావా వేసేశారు. ఎన్నికల సమయంలో తనపై దుష్ప్రచారం చేశారని, పక్షపాత వైఖరితో వార్తలు రాశారని ట్రంప్ న్యాయవాదులు వాదిస్తున్నారు. ప్రధానంగా అమెరికా ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేలా బీబీసీ వ్యవహరించిందని వారి ప్రధాన ఆరోపణ. ట్రంప్ తరపు న్యాయవాదులు పంపిన నోటీసుల ప్రకారం.. బీబీసీ తన రిపోర్టింగ్‌లో ట్రంప్‌ను ఒక విలన్‌గా చిత్రీకరించడమే కాకుండా, ఎటువంటి ఆధారాలు లేని ఆరోపణలను నిజాలుగా ప్రచారం చేసిందని పేర్కొన్నారు. . కేవలం బీబీసీ మాత్రమే కాకుండా, మరికొన్ని అంతర్జాతీయ వార్తా సంస్థలపై కూడా ఆయన ఇలాంటి చర్యలకే సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ ఆరోపణలను బీబీసీ తోసిపుచ్చింది. తాము ఎప్పుడూ నిష్పాక్షికంగా, అత్యున్నత జర్నలిజం ప్రమాణాలకు కట్టుబడి వార్తలను అందిస్తామని స్పష్టం చేసింది. ఒక ప్రజాస్వామ్య దేశంలో నాయకుల పనితీరును విశ్లేషించడం , ప్రశ్నించడం మీడియా బాధ్యత అని, ఇందులో ఎటువంటి వ్యక్తిగత ద్వేషం లేదని సంస్థ ప్రతినిధులు పేర్కొంటున్నారు. గతంలో కూడా ట్రంప్ సిఎన్ఎన్ , న్యూయార్క్ టైమ్స్ వంటి సంస్థలపై కోర్టుకు వెళ్లిన దాఖలాలు ఉన్నాయి. అయితే, ఈసారి ఏకంగా రూ. 90 వేల కోట్ల భారీ మొత్తాన్ని డిమాండ్ చేసి.. ఔరా ట్రంప్ అనిపిస్తున్నారు.

# మోదీ సహనం పరీక్షిస్తున్న తెలంగాణ నేతలు!



"మోదీతో విందులో జరిగిన చర్చల్ని బయటపెట్టిన వారెవరు?. మోదీ బయటకు చెప్పవద్దనిచెప్పారు?. బయటకు చెప్పిన వారిపై చర్యలు తీసుకుంటాం"..అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో ఆవేశపడ్డారు. ఆయన అలా అన్నారు కానీ ఆ సమావేశంలో మోదీ ఎం చెప్పారో ఆయన కూడా ఈ మీడియా చిట్ చాట్ లో చెప్పారు. ఒడిషాలో బలమైన నేతలు లేరు కానీ పార్టీ అధికారంలోకి వచ్చింది. తెలంగాణలో అలా కలసి కట్టుగా ప్రయత్నించాలని చెప్పారు. కానీ తెలంగాణ నేతలు ఏం చేస్తున్నారు?. చివరికి మోదీతో సమావేశం వివరాలు లీక్ అయ్యాయని అంతర్గత రాజకీయాలు చేసుకుంటున్నారు.

### తెలంగాణ బీజేపీ రాను రాను నిర్వీర్యం

తెలంగాణ బీజేపీ రాను రాను కుంచించించుకుపోతోంది. దానికి పంచాయతీ ఎన్నికల ఫలితాలే నిదర్శనంగా కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ తో లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్న చోట ఆ పార్టీకి మంచి ఫలితాలు వస్తున్నాయి. కానీ తమ పార్టీ ప్రజా ప్రతినిధులు ఉన్న చోట కూడా భారీ విజయాలు దక్కించుకోలేకపోతోంది. ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారు. వారంతా మంచి మెజార్టీలతో గెలిచారు. కానీ పంచాయతీ ఎన్నికలను పట్టించుకోవడం లేదు. ఈటల రాజేందర్ మల్కాజిగిరి కన్నా హుజూరాబాద్ పైనే ఎక్కువ దృష్టి పెడుతున్నారు. ఇతర ఎంపీలూ అంతే.

### అందరూ కలసి కట్టుగా పని చేయాలనే రామచంద్రరావుకు పదవి

ఎవరికి పదవి ఇస్తే ఎవరు అసంతృప్తికి గురవుతారోనన్న ఉద్దేశంతో అందర్నీసమానంగా ఉంచుతూ.. ప్రధాన పదవులకు పెద్దగా పోటీ పడని రామచంద్రరావును అధ్యక్షుడిగా నియమించారు. కానీ ఈ నియామకాన్ని బీజేపీ నేతలు వేరేగా తీసుకున్నారు. అసలు పని చేయడం మానేసారు. కొంత మంది అడ్వాంటేజ్ గా తీసుకున్నారు. తెలంగాణ బీజేపీలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ తో పాటు డీకే అరుణ, రఘునందన్ రావు లాంటి వాళ్లు ఉన్నారు. అందరూ ఎప్పుడూ ఒక్క మాట మీద లేరు. ఎవరి రాజకీయాలు వారు చేస్తున్నారు. వీరిలో ఎవరికైనా అధ్యక్ష పదవి వచ్చి ఉంటే పరిస్థితి ఇంకా ఘోరంగా ఉండేది. ఇప్పుడు రామచంద్రరావు చెప్పిన మాట వినరు. పార్టీ తరపున పోరాటం చేయరు. దీంతో హైకమాండ్ రామచంద్రరావు నియామకంలో చేసిన ప్రయోగం రివర్స్ అయినట్లయింది.

### ప్రధాని మోదీ ఎన్ని సార్లు చెబుతారు ?

బండి సంజయ్ నాయకత్వం ఉన్నప్పుడు ఆ పార్టీ పరిస్థితి మెరుగ్గానే ఉండేది. కానీ ఆయన ఎదుగుదల చాలా మందికి నచ్చలేదు. అందుకే నియంత్రించారు. చివరికి ఇప్పుడు అటూ ఇటూ కాకుండా అయిపోయింది. అటు ఈటలను ప్రోత్సహిస్తే బండి సంజయ్ ఒప్పుకోరు. బండి సంజయ్ ను ప్రోత్సహిస్తే ఈటల, కిషన్ రెడ్డి అంగీకరించరు. పార్టీ నేతల మధ్య ఏ మాత్రం సరిపడని ఈ రాజకీయాన్ని మోదీ ఎంతో కాలం సహించే అవకాశం లేదు. పార్టీ పరిస్థితి మెరుగుపడకపోతే ఆయన కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# రాష్ట్రంలో మళ్లీ ఎన్నికలు!




పంచాయతీ ఎన్నికలు ముగుస్తుండటంతో పరిషత్ (MPTC, జడ్పీ) ఎలక్షన్కు ప్రభుత్వం, ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. తాజాగా ఈ ఫైల్ను అధికారులు సీఎంకు పంపారు. రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదించారు. పంచాయతీ తరహాలోనే రిజర్వేషన్లు ఖరారు చేశారు. సీఎం ఆమోదిస్తే ఈ నెల 25లోపు షెడ్యూల్ విడుదల, లో ఎన్నికలు పూర్తి చేసేలా ప్లాన్ చేసినట్లు సమాచారం.

# పాఠశాలలకు బాంబు బెదరింపులు

గుజరాత్‌లో బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. అహ్మదాబాద్ లోని పలు పాఠశాలలకు బుధవారం ఉదయం బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. అప్రమత్తమైన పోలీసులు ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. నగరంలోని మహారాజా అగ్రసేన్ స్కూల్, వేజల్పూర్ జైడస్ స్కూల్, నిర్మాణ్ స్కూల్, డివైన్ స్కూల్, ఆవిష్కర్ స్కూల్, కలోల్ దేవ్ ఇంటర్నేషనల్ సహా ప్రముఖ పాఠశాలలకు ఈ బెదిరింపులు వచ్చాయి. పాఠశాలల ఆవరణలో పేలుడు పదార్థాలు ఉంచినట్లు బెదిరింపు మెయిల్‌లో పేర్కొన్నారు.

తెలుగు-వెలుగు
గురువారం డిసెంబర్ 18 2025

## గోపులారం సర్పంచ్ సన్మానించిన శంకర్పల్లి డైరెక్టర్ సర్ తాజ్



**తెలుగు వెలుగు శంకర్పల్లి**
శంకర్పల్లి మార్కెట్ డైరెక్టర్ సర్ తాజ్ మాట్లాడుతూ మండలంలోని గోపులరం గ్రామం చెందిన రవీందర్ రెడ్డి సర్పంచ్ ఎన్నికల్లో నిలబడి సర్పంచిగా గెలవడం జరిగింది రవీందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేయడం జరిగింది శంకర్పల్లి మార్కెట్ డైరెక్టర్ గా ఉండి గ్రామ ప్రజలకు సేవలు అందించాలని ఉద్దేశంతో ఎన్నికల్లో పోటీపడి విజయం సాధించిన నందుకు ఎంతో సంతోషకరమని సూచించారు

## కూకట్పల్లి భారత్ ప్రకాష్ పరిషత్ కార్యాలయంలో పౌరాణిక పద్య నాటకాల ప్రదర్శన...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సౌజన్యం తో ఎ ఎ టి ఎమ్, హైదరాబాద్ వారి వార్షికోత్సవ సందర్భంగా పౌరాణిక పద్య నాటకములు కూకట్పల్లిలోని భారత్ వికాస్ పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. డా. ఉప్పాల అంజు బాబు, రావణ బ్రహ్మ ఏకపాత్ర,డా. జి. డి. నాయుడు గబ్బిలం, ఏకాంకములు, శ్రీ కృష్ణ రాయబారం శయన దృశ్యం కృష్ణ పాత్రలో కిషోర్ కుమార్, అర్జునుడు సోమర స్వామి చౌదరి, దుర్యోధనుడు నందనవనం సురేంద్రనాథ్ ప్రదర్శించారు. అనంతరం మన్నె సర్వేశ్వర రావు హరిశ్చంద్రుడుగా, సాయిలక్ష్మీ చాగంటి చంద్రమతి గా, పిన్నింటి వెంకట్రావు నక్షత్రకుడుగా, భీశెట్టి అప్పలరాజు కాలకౌశికునిగా, కోన అప్పారావు శిష్యునిగా, మాస్టర్ హృషికేష్ లోహితునిగా నటించారు. ఈ నాటకాలకు ప్రెసిడెంట్, ఎ ఎ టి ఎమ్, డా నామా చంద్రబాబు నాయుడు సంగీతం సమకుర్చగా, తబల తో టి. వీరబ్రహ్మం సహకారం అందించారు. వైస్ ప్రెసిడెంట్, ఎ ఎ టి ఎమ్ శ్రీ ఇందుకూరి మనోహర రాజు కార్యక్రమం పర్యవేక్షించారు. రసవత్తరంగా సాగిన అన్ని ఘట్టాలు ఆహుతులను అలరింపజేసాయి.

## నష్టపరిహారం ప్రకటించకుండానే కూల్చివేతలు చేపట్టడం అమానుషం...

### – బిజెపి నాయకులు కుమార్ యాదవ్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఉషా ముల్లపూడి కమాన్ నుండి గాజులరామారం వెళ్లే ప్రధాన రహదారి రోడ్డు విస్తరణ సందర్భంగా ఆల్విన్ కాలనీ ఎల్లమ్మబండ రహదారి పైన ప్రజలకు నష్టపరిహారం ప్రకటించకుండానే ఇండ్లు షాపులను ఎమ్మెల్యే కార్పొరేటర్ లు దౌర్జన్యంగా కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి కూల్చివేతలను అడ్డుకొని నిలదీశారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా భయభ్రాంతులకు గురి చేస్తూ కనీసం సామాను తీసుకునే వెసులుబాటు కల్పించకుండా దుర్మార్గంగా కులగొట్టడం చాలా బాధాకరం అన్నారు. పెద్దోడికి ఒక న్యాయం పేదోడికి ఒక న్యాయం అనే విధంగా తులసి వనం దగ్గర కూలగొట్టకుండా వారికి సర్దుకునే అవకాశం ఇచ్చి పేదోడి దగ్గర మాత్రం ప్రజా ప్రతినిధులు దగ్గరుండి కులగొట్టడం వెనుక ఆంతర్యం ఏమిటో ప్రజాప్రతినిధులు తెలపాలన్నారు. నిజాంపేట్ వరకు ఉన్న హై టెన్షన్ లైన్ విస్తరణ చేయకుండా కేవలం ఈ రోడ్డు మాత్రమే విస్తరణ చేయడం వెనుక ఎవరి ఆస్తులను కాపాడడం కోసం ఆస్తుల ధరలు పెంచుకోవడం కోసం చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని కూల్చి వేసిన వాటికి వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని లేని పక్షంలో బాధితులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలోబిజెపి రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, కేశవరావు, నాయకులు సురేష్, రాజు, అంజన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు తుంగలో తొక్కి అక్రమ మట్టి తవ్వకాలు

### – అవినీతిని అడ్డుకునేందుకు మాజీ ఎమ్మెల్యే “సత్తి” పోరాటం:సర్పంచ్ వీరభద్రరావు

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి/రంగాపురం):**
నిబంధనలు తుంగలో తొక్కి కూటమి నేతలు కుదుముల చెరువు లో మట్టి అక్రమంగా గ్రామాలకు తరలించి సొమ్ములు చేసుకుంటున్నారని సర్పంచ్ జి వీరభద్రరావు ఆరోపించారు.బుధవారం రంగాపురం సర్పంచ్ వీరభద్రరావు మాట్లాడుతూ కేవలం మూడు అడుగుల లోతు వరకు మాత్రమే మట్టి తవ్వేందుకు అనుమతి ఉండగా నిబంధనలకు నీళ్ళుదిలి అక్రమంగా పది అడుగుల లోతు వరకు తవ్వి మట్టి ఇతర గ్రామాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని విమర్శించారు.166 ట్రక్కుల మట్టి కేవలం ఒక రైతు పొలంలో మెరక వేసుకునేందుకు మాత్రమే అనుమతి ఇచ్చినప్పటికీ ఆ రైతు పొలంలో ఎటువంటి మెరక వేయలేదని ఆ మట్టి ఇతర గ్రామాల ప్రైవేటు లే ఔట్ల కు తరలించి సొమ్ములు చేసుకుంటున్నారని సర్పంచ్ జి వీరభద్రరావు విమర్శించారు.అవినీతి అడ్డుకునేందుకు అలుపెరగకుండా పోరాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కి రంగాపురం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని సర్పంచ్ అన్నారు.రైతు రాజేష్ మాట్లాడుతూ కూటమి నేతలు అభివృద్ధి పేరుతో అక్రమంగా మట్టి తవ్వి కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని చెప్పారు.మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అక్రమ తవ్వకాలు అడ్డుకునే ప్రయత్నం చేయడం తో ఆయన పై బురద జల్లే ప్రయత్నం చేయడం కూటమి నేతలకు తగదని రైతు రాజేష్ పేర్కొన్నారు.



# కవిత పార్టీతో BRSకు పెనుముప్పు

రాజకీయ పార్టీ పెడతానని 2028 ఎన్నికల్లో పోటీ చేస్తానని కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఆమె పార్టీ పెట్టరని ఎవరూ అనుకోవడంలేదు. పార్టీ పెట్టే ఉద్దేశం లేకపోతే ఆమె ఇంతగా శ్రమించాల్సిన అవసరం ఉండదు. జనంబాట అని ప్రజల్లో తిరుగుతున్నారు. బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడుతున్నారు. కాంగ్రెస్ నూ వదలడం లేదు. ఆమె తనకంటూ ఓ ఫాలోయింగ్ పెంచుకుంటున్నారు. రెబల్స్ కు ఎప్పుడూ ఓ ప్రత్యేకమైన మద్దతు ఉంటుంది. అది కొంత అయినా ఎఫెక్టివ్ గా ఉంటుంది. కవిత పెట్టబోయే పార్టీ కి ఈ ఎఫెక్ట్ చాలా ఎక్కువగా ఉంటుంది.

### కవిత చీల్చే ప్రతి ఓటు బీఆర్ఎస్ పార్టీదే!

కవిత రాజకీయ పార్టీ పెట్టి ఎన్నికల్లో పోటీ చేస్తే ఆ పార్టీకి ప్రతి ఓటు భారత రాష్ట్ర సమితిదే అవుతుంది. ఆ పార్టీ నుంచి మాత్రమే ఓటు బ్యాంకును కవిత సంపాదించుకోగలుగుతుంది. బీజేపీ మద్దతుదారులు లేదా కాంగ్రెస్ మద్దతుదారులు, ఓటు బ్యాంకు కవిత వైపు వెళ్లే అవకాశం లేదు. కవితకూ ఈ అంశంపై స్పష్టత ఉంది. అందుకే తెలంగాణ వాదం వినిపిస్తూనే రాజకీయం చేస్తున్నారు. బీసీ ఉద్యమం చేస్తున్నారు. కవితకు తెలంగాణ ఉద్యమంతో ప్రత్యక్ష సంబంధం ఉంది. ఆమె కోసం కొంత మంది ఉద్యమకారులు తరలి వస్తారు. అందులో సందేహం ఉండదు. ఎలాచూసినా ఆమె కోసం వచ్చే వారంతా.. భారత రాష్ట్ర సమితి మద్దతుదారులే అవుతారు. అలాగే ఓట్లు వేసేవారు కూడా.

### తెలంగాణ రాజకీయాలు సంక్లిష్టం- రెండు,మూడు శాతం తేడాతో పాతాళంలోకి!

ప్రస్తుతం తెలంగాణ రాజకీయాలను పరిశీలిస్తే.. వచ్చే ఎన్నికల్లో సంకుల సమరం సాగుతుంది. ఓ వైపు బీఆర్ఎస్, మరో వైపు బీజేపీ.. అధికార పార్టీగా కాంగ్రెస్ హోరాహోరీగా తలపడతాయి. ఆ పార్టీల మధ్యలో కవిత పార్టీ తన ఉనికి



కోసం పోటీ పడుతుంది. ఎలా చూసినా కవిత పార్టీకి మూడు శాతం ఓట్లు వస్తాయనుకుందాం. ఆ మూడు శాతం ఓట్లు బీఆర్ఎస్ పార్టీకి మైనస్ అవుతాయి. హోరాహోరీ పోరులో మూడు శాతం బీఆర్ఎస్ ఓట్లు కవిత పార్టీ చీరిస్తే.. ఆ పార్టీ అభ్యర్థులు బలమైన చోట్ల కూడా గెలుపొందడం కష్టమవుతుంది. కడప జిల్లాలో షర్మిల దెబ్బకు వైసీపీ ఏడు చోట్ల ఓడిపోవాల్సి వచ్చింది. షర్మిల వల్ల వైసీపీ ఓట్లు కాంగ్రెస్ కు పడ్డాయి. తెలంగాణనూ అదే జరుగుతోంది.

### కవితతో పంచాయతీ పెంచుకోకపోవడం ఉత్తమం !

ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నేతలు కవితను టార్గెట్ చేస్తున్నారు. కవిత ఆరోపణలు చేస్తున్నారు. అది ఆమె రాజకీయ వ్యూహం. ఆ విషయం బీఆర్ఎస్ నేతలకూ స్పష్టత ఉంది. ఆమె అటెన్షన్ రాణి అని విమర్శిస్తున్నారు. అయినా టార్గెట్ చేయకుండా ఉండలేకపోతున్నారు. ఆమె ఇలాంటి విషయాలను అడ్వాంటేజ్ గా తీసుకుని మరింత రాజకీయం చేస్తున్నారు. దాని వల్ల కవితకే పబ్లిసిటీ వస్తోంది. ఆమె కరెక్ట్ లైన్ లోనే ఉన్నారు. కానీ కవిత వల్ల తమకు జరగబోయే ముప్పును అంచనా వేయలేని బీఆర్ఎస్ నేతలు మాత్రం ఇష్టం వచ్చినట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. ఇవాళ కాకపోతే రేపు అయినా కవితతో రాజీ చేసుకుంటేనే బీఆర్ఎస్ కు మేలు. ఈగోకు పోతే.. అంతా అయిపోయిన తరవాత చక్కదిద్దుకుందామని ప్రయత్నం చేసినా ఫలితం ఉండదు.

# సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు







**తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి 17-12-2025**
మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని
ఈరోజు CR ఫౌండేషన్ లో స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.
ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది.
CR ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళా సంక్షేమ కేంద్రం ఆవరణలో జరిగిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు, సి ఆర్ ఫౌండేషన్ ట్రెజరర్ వి. చెన్నకేశవ రావు మాట్లాడుతూ “ పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు” అని అన్నారు. “ ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం కూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము” అని అన్నారు. “ ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక శ్రమతో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు” అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ శ్రీమతి జోస్యభట్ల కల్పన జడ్జీగా వ్యవహరించారు. ఈ పోటీలలో 75 మంది విద్యార్థినులు, మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంక్షేమ కేంద్రం కమిటీ సభ్యులు శ్రీమతి వి. లలిత, శ్రీమతి వంక లక్ష్మి , ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు నచ్చడం వల్లే చేరికలు...

**– టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కాంగ్రెస్ పార్టీ అభిలంబిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు నచ్చడం వల్లే తమ పార్టీ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు.బండి రమేష్ సమక్షంలో ఏఎంసి డైరెక్టర్ జమీర్ ఆధ్వర్యంలో బుధవారం రోజు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమదుర్గ భవన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, విధానాలను నచ్చి సుమారు 50 మంది ఇతర పార్టి నాయకులు, కార్యకర్త లో కాంగ్రెస్ పార్టీ తీర్సంపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ స్వాగతం పలుకుతు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టి అభివృద్ధి చూసి



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఈ చేరికలు కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తాయని స్పష్టం చేశారు. అలాగే దేశంలో ఘనమైన చరిత్రగల పార్టి కాంగ్రెస్ పార్టి అని కాంగ్రెస్ పార్టి ఎప్పుడు పేదలకు అండగా ఉండే పార్టి కాంగ్రెస్ పార్టి అన్నారు. సంక్షేమ పథకాలలో ఉచిత బస్సు, గృహ జ్యోతి, కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ (పది లక్షల ఆరోగ్య భీమా), ప్రజా ప్రభుత్వం తరపున ద్వాక్రా మహిళా గ్రూపులకు పెట్రోల్ పంపులు,ఆర్టీసీ బస్సుల కాంట్రాక్టులు ప్రభుత్వం ఇస్తుందన్నారు. రాబోయే రోజులలో అర్హులైన ప్రజలందరికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇతర సంక్షేమ పథకాలు వచ్చే విధంగా చూస్తానన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో పాత డివిజన్ల తో పాటు కొత్తగా ఏర్పాటైతున్న 15 డివిజన్లలో కాంగ్రెస్ పార్టి జండా ఎగురుతే నియోజకవర్గం లో ఇంటిగ్రాటెడ్ స్కూల్స్, విధ్యా, వైద్యం, స్థానిక సమస్యలు, తాగు నీరు, రోడ్లు, డ్రైనేజి, కమ్యూనిటీ హాల్స్ ఇతర అభివృద్ధి తన వంతు కృషి చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్లా,యూత్ వైస్ ప్రెసిడెంట్ నజీర్, కూకట్పల్లి యూత్ వైస్ ప్రెసిడెంట్ మోసిన్, మహిళ కాంగ్రెస్ సాయి తులసి, కూకట్పల్లి మండల్ యూత్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, డిస్టిక్ జనరల్ సెక్రెటరీ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఈశ్వరియా విశ్వవిద్యాలయం సామాజిక సౌహార్దానికి తన వంతు సహకారం అందిస్తుంది... మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
వ్యవసాయప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం రాజయోగ ధ్యానం ద్వారా ఆధ్యాత్మిక అవగాహన, అంతరంగిక శాంతి, నైతిక విలువల వ్యాప్తికి కీలక పాత్ర పోషిస్తూ వ్యక్తిగత శ్రేయస్సుతో పాటు సామాజిక సౌహార్దానికి తన వంతు సహకారం అందిస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.ఈ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందుతాయన్నారు. బుధవారం మాధాపూర్ డివిజన్ పరిధి మాతృశ్రీ నగర్లో ఏర్పాటు చేసిన హార్మనీ హైట్స్ ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూకట్పల్లి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్లు బండి రమేష్ దంపతులు జగదీశ్వర్ గౌడ్ లతో కలిసి



పాల్గొన్నారు. ఓం శాంతి ఇన్‌చార్జ్‌లు, బ్రహ్మకుమారీస్ సోదరీమణులు కాలనీ వాసులు పాల్గొన్నారు.
ఓం శాంతి అనేది ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఇశ్వరియ విశ్వవిద్యాలయంలో విస్తృతంగా ఉపయోగించే పవిత్ర ఆధ్యాత్మిక అభివాదం అని వక్తలు పేర్కొన్నారు. దీనికి లోతైన అర్థం, ఉద్దేశ్యం ఉన్నాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు.
ఓం శాంతి అనే పదం ద్వారా మనము శరీరాలు కాదు ఆత్మలమనే సత్యాన్ని, అలాగే మన అసలైన స్వభావం శాంతియేనని గుర్తుచేస్తుందని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు.
సంస్థ ప్రధానంగా రాజయోగ ధ్యానానికి ప్రసిద్ధి అని ఇది ఆత్మను అవగాహన చేసుకోవడం పరమాత్మతో అనుసంధానం సాధించడం ద్వారా అంతరంగిక శాంతి, ఆత్మబలం పెంపొందించే ఆధ్యాత్మిక సాధన విధానం అన్నారు. అలాగే ధ్యానం, ఒత్తిడిని ఎదుర్కొనే విధానాలు, సంబంధాల మెరుగుదల మరియు విలువల ఆధారిత జీవనశైలిపై ఉచిత శిక్షణలు, వర్క్‌షాప్‌లను అందిస్తోందని అన్నారు.
ఈ కార్యక్రమంలో నాయకులు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పుష్ప రెడ్డి, ఫణి కుమార్ , నయీమ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం....
# పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు.ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,అధికారులతో కలిసి ఆరెకపూడి గాంధీ బుధవారం పరిశీలించారు.
ఈ సందర్బంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజుల రామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని ,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినదని అన్నారు. ఇక్కడి100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి, ప్రణాళిక ను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విభాగిని పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదనీ అధికారులను ఆదేశించారు. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మబండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చర్యలను వెంటనే చేపట్టవివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, 100 ఫీట్ రోడ్డు విస్తరణ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని,ఈ100 ఫీట్ రోడ్డు విస్తరణ వలన ప్రజలకు సమయం, ఇంధనం ఆదా అవుతుందని,మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామని తెలియజేశారు.ట్రాఫిక్ సమస్య నివారణకై నాణ్యమైన ,మన్నిక గల రోడ్లను నిర్మిస్తామని , ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.

# జిల్లాలో మూడవ విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి

**– 83.56 శాతం పోలింగ్ నమోదు**
**– మాటల యుద్ధం మాత్రం..! ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ పోరు.**



**తెలుగు వెలుగు: వికారాబాద్, డిసెంబర్, 17.**
2 వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో..వికారాబాద్ జిల్లాలో మూడవ విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతం గా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం జిల్లాలోని 5 మండలాల్లో జరిగిన మూడవ విడత ఎన్నికల సందర్భంగా...
83.56 శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మూడవ విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ, కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, పోలింగ్ అధికారులు సమన్వయం తో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మొదటి, రెండవ, మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు, వారి ప్రతినిధులు కానీ ఎవ్వరు విజయోత్సవ ర్యాలీలు, బహిరంగ సమావేశాలు, ఊరేగింపులు జరుపుకోవద్దని, గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలు పూర్తి అయినా కూడా, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను జారీ చేసే వరకు కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. నియమ నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. మూడు విడతల్లో ఎన్నికల భరిలో పోటీ పడుతున్న ప్రత్యర్థుల మధ్యలో మాటల యుద్ధం తప్పా భౌతిక మైన దాడులు జరగలేదని, ఎన్నికల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అన్ని విడతల్లో ను ఓటింగ్ శాతం సరిసమానంగా పోలయ్యిందని తెలిపారు. ఎన్నికల నిభందనలు గెలిచిన, ఓటమి చెందినవారు అందరు పాటించాలని, శనివారం భాద్యతలు తీసుకోవాల్సి ఉండగా ముహూర్తం బాగులేదని కొందరు గెలిచిన సర్పంచులు ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకు వెళ్లగా 20 తేది: శనివారం బదులు 22 వ తేది: సోమవారం కు వాయిదా వేశారు. అప్పటి వరకు ఎన్నికల కోడ్ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా శంకరోళ్ల సురేష్ ముదిరాజ్ సత్తయ్య నియామకం...


శంకరోళ్ల సురేష్ ముదిరాజ్ గతంలో బీఎస్పీ శేరిలింగంపల్లి ఇంచార్జ్‌గా బాధ్యతలు నిర్వహించారని తీన్మార్ మల్లన్న

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్ చేతుల మీదుగా అధికారిక నియామక పత్రం అందజేశారు. పార్టీ రాష్ట్ర జిల్లా కార్యవర్గ సూచనల మేరకు శంకరోళ్ల సురేష్ ముదిరాజ్ సత్తయ్యను రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు.
ఈ నియామకం పార్టీ అధ్యక్షులు ఎంఎల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి సుధగాని హరిశంకర్ గౌడ్ ఆమోదంతో జరిగింది. నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్ స్వయంగా అందజేశారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్ మాట్లాడుతూ
ఆలోచనలు, ఆశయాలు నచ్చి తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో వివిధ పార్టీల నుంచి మరిన్ని నాయకులు టీఆర్పీ పార్టీలోకి చేరే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ విస్తరణ మహిళా శక్తీకరణ గ్రామవార్డు స్థాయిల్లో పార్టీ బలోపేతం కోసం సురేష్ ముదిరాజ్ కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని నూతన ఉపాధ్యక్షుడు సురేష్ ముదిరాజ్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మి, డా. రీతూ శర్మ, రాధమ్మ, జిత్తు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలు గ్రామ ఐక్యతకు నిదర్శనం: ఎమ్మెల్యే నల్లమిల్లి

**– వీరుళ్ళమ్మ ఉత్సవాలకు ఎమ్మెల్యే పందిరి రాటకు మంచి**




**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**
భారతదేశ సనాతన సంస్కృతిలో గ్రామ దేవతలు గ్రామ ఐక్యతకు నిదర్శనమని కుల,మత, ప్రాంతాలకతీతంగా అన్నదమ్ముల భావంతో ఐక్యంగా నిర్వహించుకోవాలనే అద్భుతమైన ఆలోచనతో మన పూర్వీకులు గ్రామదేవతల సంస్కృతి ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.ఎంతో ప్రఖ్యాతిగాంచిన అనపర్తి శ్రీ వీరుళ్ళమ్మ తల్లి జాతర,తీర్థ మహోత్సవం (సంక్రాంతి లో) సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పందిరి రాట కు మంచి చేసి ఉత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ పూర్వీకులు ఒక అద్భుతమైన ఆలోచనతో అందరూ ఐక్యతతో కలిసి ఉండాలి అనే ఏకైక లక్ష్యంతో ఇటువంటి భక్తి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అనపర్తి శ్రీ వీరుళ్ళమ్మ గ్రామదేవత, బాపనమ్మ తల్లి ఉత్సవాలు అత్యంత ఘనంగా ప్రతి ఏటా నిర్వహించుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. గత ఎన్నో వందల ఏళ్లుగా గ్రామంలో సంక్రాంతి మూడు రోజులపాటు వీరుళ్ళమ్మ తల్లి జాతర మహోత్సవం పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. ఇన్నేళ్లుగా వీరుళ్ళమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వం తరపు నుంచి సహాయ సహకారాలు అందించడం కూడా జరుగుతుందని తెలిపారు. మూడు రోజులపాటు ఎటువంటి అవాంతరాలు లేకుండా అత్యంత వైభవంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించుకోవడంలో ఆ తల్లి కరుణ కటాక్షాలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే నల్లమిల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండలం టిడిపి అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), సత్తి వెంకట రామారెడ్డి, సర్పంచులు గొల్లు హేమ తులసి, గిరడా గంగాభవాని, వర్తక సంఘం అధ్యక్షులు కొవ్వూరి వెంకటరామారెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు సత్తి సత్యనారాయణ రెడ్డి, మేడపాటి రామకృష్ణారెడ్డి, సత్తి రామారెడ్డి,మేడపాటి శివ శంకర్ రెడ్డి,సత్తి శ్రీనివాసరెడ్డి, సబ్బెళ్ళ సుధాకర్ రెడ్డి, బెండమూరి రాజశేఖర్ కొవ్వూరి అప్పారెడ్డి, మేడపాటి సత్యన్నారాయణ రెడ్డి(అన్నవరం), పడాల కళ్యాణ్ రెడ్డి, నాగిరెడ్డి, మామిడిశెట్టి శ్రీను తదితరులు ఉన్నారు.

# ఆల్విన్ కాలనీలోని ఎల్లమ్మ చెరువును ప్రక్షాళన చేయాలి...

**– బి ఆర్ ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఆల్విన్ కాలనీ డివిజన్ తులసి వనం అపార్ట్మెంట్స్ ఎదురుగా ఉన్న ఎల్లమ్మ చెరువులో హెచ్ఎంటి శాతవాహన నగర్, ఇంద్రహిల్స్ సరిహద్దులోని భీమిని చెరువులో డ్రైనేజీ కలుషిత నీళ్లు చేరడంతో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు పూడికలు తీయకపోయడంతో ఏర్పడిన చెత్త వలన పందులు, దోమల, విషపురుగులతో చెరువు సరిహద్దుల ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నార నీ అన్నారు. దీన్ని ఇప్పటికైనా హైడ్రా అధికారాలు గుర్తించి చెరువుని ప్రక్షాళన చేసి ఈ సమస్యల నుండి విముక్తి చేయాలనీ డిమాండ్ చేస్తూ ఆ బుధవారం చాయ్ బిస్కెట్ కార్యక్రమంలో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ నాయకులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సేవ్ ఎల్లమ్మ చెరువు ప్లెకార్డ్స్ లతో నిరసనలు తెలిపారు.
ఈ సందర్బంగా ఎర్రబెల్లి సతీష్ రావు మాట్లాడుతూ మురికినీటిని చెరువులో కలవకుండా డైవర్ట్ చేయడానికి గత ప్రభుత్వ మంత్రి కేటీఆర్ ఏర్పాటు చేసిన ఎస్ టి పి పనులని కూడా నల్లేరుమీద నడకలగా చేస్తున్నారని మండిపడ్డారు.
ఇప్పటికైనా అధికారులు ఈ మురికి నీటి సమస్యలనుండి చెరువు చుట్టూ ఉన్న స్థానిక ప్రజలను కాపాడాలని కోరారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాములు గౌడ్, జనార్ధన్, నాగేశ్వరరావు, జగదీష్, వెంకటేష్, శ్రీధర్, రాజు, అరవింద్, రవి, శ్రీనివాస్, నర్సింహా, ఖాజా, రహీం, ఫజల్, రామకృష్ణ, మాధవరెడ్డి, ధనరాజ్, నాగరాజు, దయానంద్, స్వరూప రాణి, దేవి రెడ్డి, ప్రీతీ, మహమూదా, ధనలక్ష్మి, గణిత, జబీన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనపర్తి యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా “పెన్షనర్స్ డే”





**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**
స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అనపర్తి యూనిట్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ భవనం లో పెన్షనర్స్ డే ఘనంగా నిర్వహించారు.బుధవారం కె.సాల్మన్ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తహాశీల్దార్ డి వి ఎన్ అనీల్ కుమార్, ఎంపిడిఓ ఎమ్ రామకృష్ణారెడ్డి, ఎస్ టి వో వి.శ్రీనివాస్, సీనియర్ అకౌంటెంట్ పి.శ్రీనివాసులు,గౌరవ అధ్యక్షుడు పి వి ఎన్ సూర్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.గత పదమూడు సంవత్సరాలుగా అసోసియేషన్ అభివృద్ధికి,భవన నిర్మాణానికి చేసిన సేవలకు గుర్తింపుగా అతిథుల చేతుల మీదుగా సభ్యులు సూర్యనారాయణని శాలువా, పూలమాల, మెమెంటోతో ఘనంగా సత్కరించారు.సంఘం చేస్తున్న సేవలను అతిధులు కొనియాడారు.తమ అనుభవాలు సమాజ సేవకు,ప్రాంతం అభివృద్ధికి వినియోగించాలని తహశీల్దార్, ఎంపిడిఓ సూచించారు.పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తాము కృషి చేయగలమని ఎస్ టి వో శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.అనంతరం 75 ఏళ్ళు నిండిన ఎనిమిది మంది కి అసోసియేషన్ తరపున ఘనంగా సత్కరించారు.కార్యదర్శి గొలుగూరి రామా రెడ్డి, ట్రెజరర్ ఎమ్ వి సుబ్రహ్మణ్యం, జిల్లా ఉపాధ్యక్షుడు చాగంటి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు ఎమ్.వి.కృష్ణారెడ్డి, ఎస్ వి రామా రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్రం లోని మోదీ బీజేపీ ప్రభుత్వం తెలంగాణా ప్రజలకు మరో కానుక...



హైదరాబాద్ లోని బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం కు 4 కోట్ల రూపాయలు కేటాయింపు.... ఈ డబ్బులతో Go3 అంతస్తులతో అత్యాధునిక సౌకర్యాల తో 1,2 అంతస్తుల్లో అన్నప్రసాద హాల్స్,,, 3 వ అంతస్తులో క్యాంటీన్,, ఇవే కాకుండా సోలార్ ప్యానెల్స్,,, స్త్రీ పురుషులకి వేరు వేరు గా బయో టాయిలెట్స్,,,ఆటోమేటిక్ అలారం సిస్టం,,, వర్షపు నీరు వృధా కాకుండా డ్రైనేజ్,,,నీరు నిల్వకు పెద్ద నీటి ట్యాంకులు,,, త్రాగునీరు ఫిల్టర్లు,,, CCTV ఇలా అన్ని రకాల ఏర్పాట్లు ఉంటాయి....

# మరియా కుటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సహాయం



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/బిక్కవోలు):**
బిక్కవోలు మండలం ఆర్ఎస్ పేటలోని తోటపేట రెండో వీధిలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై నిరాశ్రయులైన బొడ్డు మరియా కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా నగదు, బియ్యం అందజేశారు.బుధవారం మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఇల్లు కాలిపోయి ఇబ్బందులు పడుతున్న మరియా కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం స్థానిక వైసిపి నేతలు, కార్యకర్తలు సమకూర్చిన రూ.5 వేలు,25 కేజీల బియ్యం, దుప్పట్లు, పండ్లు మరియా కుటుంబానికీ మాజీ ఎమ్మెల్యే సత్తి అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గువ్వల సత్తిరెడ్డి,చిడం ప్రకాష్,దూళ్ళ జీవన్ కుమార్,తొండాపు ఫణీంద్ర రెడ్డి,తొండాపు చందూ, సతీష్ రెడ్డి, కైలాస,పల్లి మణి కుమార్,పాబోలు వెంకన్న, బొడ్డు హర్ష తదితరులు ఉన్నారు.

# ఆరోగ్యకర సమాజమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/బిక్కవోలు):**
ఆరోగ్యకర సమాజం నిర్మాణమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం సంసద్ ఖేల్ మహోత్సవ క్రీడా పోటీలు ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.బుధవారం బిక్కవోలు జెడ్పీ హైస్కూల్లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంసేద్ ఖేల్ మహోత్సవం -2025 లో భాగంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలు ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి తేతలి సుమ, ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి,ఎంపిడిఓ, తాహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# కారం ఎక్కడున్నా ఘాటే

**పెంట్లలో పింకు జెండా తో కారం**
**అన్ని వేల అందుబాటులో ఉంటా శివ**
**ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతా...!**
**భారీ మెజారిటీతో గెలిచిన కారం శివ**

**అశ్వరావుపేట డిసెంబర్ 17 తెలుగు వెలుగు**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పెంట్లం పంచాయతీలో అధికార పార్టీపై టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కారం శివ 121 ఓట్ల మెజారిటీతో భారీ ఘన విజయం సాధించారు, నూతన పరిపాలన అవలంబనకు పెంట్లం పంచాయితీ ప్రజలు శ్రీకారం చుట్టి కారం శివను ప్రజలు నూతన సర్పంచిగా ఎన్నుకున్నారన్న వాస్తవాలు పెంట్లం గ్రామపంచాయతీ పరిధిలో గుసగుసలు వినిపిస్తున్నాయి, అలాగే అనేక హామీలతో ముందుకు వచ్చిన కారం శివ ప్రతి ఒక్క హామీలో సమయపాలన పాటిస్తానని మీడియా ముఖంగా తెలియపరిచారు,
ఈ సందర్భంగా కారం శివ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అత్యధిక మెజారిటీతో పెంట్లం గ్రామపంచాయతీ లో విజయని అందజేస్తే , ప్రతి ఒక కుటుంబంలో కారం శివ ఒక అన్నల వ్యవహరించి అన్నయ్య భరోసా కింద ప్రతి ఒక్క ఆడబిడ్డకి 5016 రూపాయలు, మామయ్య భరోసా కింద పంచాయతీ పరిధిలో అప్పుడే పుట్టిన శిశువుకి 3016 రూపాయలు, పెంట్లం పంచాయతీ పరిధిలో ఎవరైనా అకాల మరణం చెందితే తనే పెద్ద కొడుకుల వ్యవహరిస్తానని అందుకు నిమిత్తం 5016 రూపాయలు, పంచాయతీ పరిధిలో జరిగే బ్రతుకమ్మ పండుగ కు బ్రతుకమ్మ కానుకగా 2016 రూపాయలు, అందజేస్తానని తెలిపారు,
అంతేకాకుండా పెంట్లం గ్రామంలో ఉచిత పశు వైద్యశాలను ఏర్పాటు చేస్తానని, గ్రామపంచాయతీలో గ్రంథాలయాన్ని నిర్మిస్తానని, పంచాయతీలో ఉన్న ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి నెలలో మొదటి వారంలో ఒకరోజు సమస్యలపై ప్రత్యేక దృష్టి వ్యవహరిస్తానని,
పెంట్లం గ్రామం సరిహద్దుల్లో యువకులు ను ప్రోత్సహించే దానికి మినీ క్రీడా మైదానం ఏర్పాటు చేస్తానని, మూగజీవాలకు ప్రత్యేకంగా వేసవిలో దాహంతో ఇక్కట్లు పడుతున్నందుకు నీటి తొట్టెల సదుపాయం ఏర్పాటు చేసి నిర్మిస్తానని ముందస్తుగా ఇచ్చిన హామీలు తనపై నమ్మకం ఉంచి గెలిపించిన పెంట్లం గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,
ఇచ్చిన హామీలను కూడా త్వరలోనే పూర్తిస్థాయిలో పునరావృతం చేస్తానని తెలియజేశారు,
గ్రామపంచాయతీ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వోమ్ము చేయనని ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.

## నర్సయ్య గూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన అంజిమోని బాల రాజ్



**తెలుగు వెలుగు/పరిగి/డిసెంబర్ 17**
పరిగి మండలం నర్సయ్య గూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అంజిమోని బాలరాజ్ ,ఉప సర్పంచ్‌గా నగేష్ ఘన విజయం సాధించిన నేపథ్యంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లను అభినందిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం దిశగా సమిష్టిగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు చూపిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు.

# 28న కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల స్వర్ణోత్సవాలు

**కొత్తగూడెం డిసెంబర్ 17 తెలుగు వెలుగు**
స్థానిక కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల స్థాపించి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, స్వర్ణోత్సవాలను ఈ నెల డిసెంబర్ 28 (ఆదివారం) న ఘనంగా నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. శ్యామ్ కుమార్ విలేకరుల సమావేశంలో తెలిపారు.
1975 సంవత్సరంలో గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని, రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా ఆదర్శవంతమైన గురుకుల విద్యా విధానంతో, అటవీ క్షేత్ర ప్రాంతమైన కిన్నెరసానిలో ఈ విద్యాసంస్థను స్థాపించారని ఆయన పేర్కొన్నారు. పేద, బడుగు, గిరిజన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే దూరదృష్టితో అప్పటి విద్యావేత్తలు ఈ గురుకుల పాఠశాల ప్రారంభించారని తెలిపారు.
ఈ పాఠశాల నుంచి ఇప్పటివరకు 40 బ్యాచ్‌ల టెన్త్ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణులై సమాజంలోకి అడుగుపెట్టారని తెలిపారు. ఇక్కడ చదువుకున్న గిరిజన విద్యార్థులతో పాటు ఇతర వర్గాల విద్యార్థులు కూడా ఉపాధ్యాయులు, డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు,



పత్రికారంగ నిపుణులు, స్వయం ఉపాధి వ్యాపారవేత్తలు, వ్యవసాయ రంగంలో స్థిరపడిన రైతులుగా ఎదిగి సమాజానికి విశేష సేవలు అందిస్తున్నారని చెప్పారు. వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకుని సమాజ ప్రగతికి దోహదపడుతున్నారని పేర్కొన్నారు.
ఈ చారిత్రాత్మకమైన 50 ఏళ్ల ప్రయాణాన్ని స్మరించుకుంటూ స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు గత మూడు నెలలుగా అన్ని బ్యాచ్‌ల విద్యార్థులను కలుపుతూ విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా అనేక సమావేశాలు నిర్వహించి, డిసెంబర్ 28న జరిగే స్వర్ణోత్సవాల కోసం సమగ్ర ప్రణాళికతో పూర్వ విద్యార్థులు ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పారు.
స్వర్ణోత్సవాలకు అధికారులు సహా సుమారు 2000 మంది పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆహ్వానితులు పాల్గొనే అవకాశం ఉందని అంచనా వేశారు. స్వర్ణోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు, ప్రధాన వేదికను పూర్వ విద్యార్థులు మరియు పూర్వ ఉపాధ్యాయులు వచ్చి పరిశీలించి వెళ్లారని తెలిపారు.
స్వర్ణోత్సవాల ప్రధాన వేదికను పూర్వ విద్యార్థి శ్రీ జానకిరామ్ స్పాన్సర్ చేస్తున్నారని, అలాగే ఈ కార్యక్రమానికి అవసరమైన నిధులను పూర్వ విద్యార్థులే సమకూర్చుకుంటున్నారని ప్రిన్సిపాల్ వెల్లడించారు.
పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు, పనిచేసిన పూర్వ ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ స్వర్ణోత్సవాల్లో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ ఎస్. శ్యామ్ కుమార్ పిలుపునిచ్చారు.

## అయినాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కే.రజిత గౌడ్ ఘన విజయం



**తెలుగు వెలుగు/దోమ/డిసెంబర్ 17**
వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. అయినాపూర్ సర్పంచ్ అభ్యర్థి కే. రజిత గౌడ్ ఉపసర్పంచ్ నల్ల మానస ఘన విజయం సాధించారు. ప్రత్యర్థిపై 372 మెజార్టీతో సర్పంచ్ గా గెలు పొందారు. 104 ఓట్ల మెజారిటీ తో ఉపసర్పంచ్ గెలుపొందారు. అయినాపూర్ గ్రామపంచాయతీలో మొత్తం 10 వార్డులకి 10 వార్డులు గెలుపొందారు.

# రైతు బిడ్డ అదరహో

**వ్యవసాయ పనుల్లో విజయలక్ష్మి**
**ప్రజాపాలనకు పద్దం బ్రేక్ చెప్పనుందా...?**
**ఒకసారి రాజకీయ చదరంగం......!!!**
**మరోవైపు వ్యవసాయ రణరంగం.....!!!**
**మండల వ్యాప్తంగా మొక్కజొన్న సాగు**

**దమ్మపేట నవంబర్ 17 తెలుగు వెలుగు**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో మొక్కజొన్న వ్యవసాయ సాగు రైతులు అధికంగా ఎంతో ప్రీతిగా సాగు చేస్తున్నారు,
గత కొంత కాలం నుంచి ప్రజా సమస్యలపై పోరాడిన కొమ్ముగూడెం గ్రామానికి చెందిన పద్మ విజయలక్ష్మి కొంతమేరకు మొక్కజొన్న వ్యవసాయ సాగును కొనసాగిస్తున్న తరుణం వెలుగులోకి వచ్చింది,



ఇదంతా గమనిస్తున్న స్థానిక నాయకులు మాత్రం ఇకనుంచి పూర్తి స్థాయిలోనే వ్యవసాయ పనుల్లోని నిమ్మగ్నమవుతుందా అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు,
సమాజంలో ఉన్న చీడపురుగులనే కాదు, వ్యవసాయ పనుల్లో పునరావృతం అయ్యి చేదల పురుగుల్ని కూడా దరిచారణీయనని నిరూపించుకున్నారు,
ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన కొమ్ముగూడెం గ్రామానికి చెందిన పద్దం విజయలక్ష్మి బుధవారం రాత్రి కనక పగలనకా తన పొలంలో తానే నేరుగా పురుగుమందు పిచికారిని చేస్తున్న ఫోటోలు మీడియా ప్రతినిధి గుట్టు చప్పుడు కాకుండా క్లిక్ మనిపించారు,
ఇదంతా గమనిస్తున్న కొమ్ముగూడెం పంచాయతీ ప్రజలు శభాష్ ఆదివాసి బిడ్డ
హాజరహో అంటూ పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు, రాజకీయరన రంగంలో ఎంతోపట్టు ఉన్నప్పటికీ అకస్మాత్తుగా వ్యవసాయ రంగంలో కొనసాగడంపై అర్థం కాని ఆశ్చర్యం పద్దం విజయలక్ష్మి నిర్ణయాలు ప్రశ్నార్థకంగానే మిగిలిపోతున్నాయి.

## బర్కత్ పల్లి సర్పంచ్ అభ్యర్థి గా గెలుపొందిన భ్రమరాంబిక విశ్వనాథ్



**తెలుగు వెలుగు/పరిగి డిసెంబర్ 17**
పరిగి మండలం బర్కత్ పల్లి గ్రామం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భ్రమ రాంబికా విశ్వనాథ్ 250 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ...గ్రామ ప్రజలు నాయకులు నాపై నమ్మకం ఉంచి ఓటేసి గెలిపించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించినందుకు గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

# సర్పంచ్ ను సన్మానం చేసిన సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి

**తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి డిసెంబర్ 17,**
చేగుంట మండలం చందాయిపెట్ గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ, సాయిబాబా, ఉపసర్పంచ్ పబ్బ నగేష్ గుప్తా, ఆధ్వర్యంలో లో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసారు, ఈ సందర్భంగా వారిని సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి వారిని శాలువాతో సన్మానం చేశారు,ఈ సందర్భంగా సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వంటి పథకాలను , ప్రజలకు



అందేటట్లు చూడాలని, ప్రతి ఇంటికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అందేలా చూడాలని అన్నారు, రాబోయే జడ్పిటిసి,ఎంపిటిసి, ఎన్నికల్లో కాంగ్రెస్ జండా ఎగరాలని అన్నారు, ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు తాడేపు వెంగల్ రావు,సర్పంచ్, తాలూకా మహేశ్వరీ, సాయిబాబా, ఉప సర్పంచ్ పబ్బ నాగేష్ గుప్తా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్,వార్డ్ మెంబర్ మారబోయిన మంగ,రామగౌడ్, దప్పు ఉమారాణి,కుమార్,కాంగ్రెస్ సినియర్ నాయకులు మారబోయిన స్వామి గౌడ్, బాసా రాజు, అవుబోతు నాగరాజు, మైనారిటీ నాయకులు అక్బర్, తదితరులు

## రంగాపూర్ సర్పంచ్ గా గెలుపొందిన కరణం మందాకిని అరవిందరావు



**తెలుగు వెలుగు/పరిగి/డిసెంబర్ 17**
పరిగి మండలం రంగాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా బలపరిచిన అభ్యర్థి కరణం మందాకిని అరవింద్ రావు బుధవారం జరిగిన సర్పంచ్ ఎన్నికలలో 258 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. 8 వార్డులకు గాను 8వార్డులు బిఆర్ఎస్ పార్టీ సభ్యులు కైవసం చేసుకున్నారు. రంగాపూర్ గ్రామ ప్రజలు మాపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించినందుకు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## చేగుంటలో ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

**తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి డిసెంబర్ 17**



మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో నేడు అధ్యక్షులు కరణం నర్సింలు ఆధ్వర్యంలో ఘనంగా పెన్షనర్ల దినోత్సవం జరుపుకున్నారు. మొదటగా విశ్రాంతి ఉద్యోగులు ఒకరికొకరు పెన్షనర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ప్రతి ఒక్కరిని శాలువాతో సన్మానించి మెమొంటోనీ బహుమతిగా ఇచ్చారు. అధ్యక్షులు కరణం నర్సింలు మాట్లాడుతూ ఈ పెన్షనర్ల దినోత్సవాన్ని భారత దేశంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 17న పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్లు సహకారాన్ని గుర్తించడానికి అభినందించడానికి పెంచిన దినోత్సవాన్ని జరుపుకుంటారని అన్నారు. ఇది దేశం కోసం వారి అంకితభావం సేవను గుర్తించడానికి ఒక అవకాశం అని పెన్షనర్లు వారి కుటుంబాల త్యాగాలు అంకితభావాన్ని గుర్తించడానికి ఒక రోజు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చేగుంట లోని ప్రింట్ అండ్ ఎలక్ట్రిక్ మీడియా విలేకరులను కూడా శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కరణం నర్సింలు, ప్రధాన కార్యదర్శి,సూర్య ప్రకాష్, దొడ్ల రామచందర్, తాళ్లపల్లి రాజేశ్వర్, తదితరులు, మీడియా నుండి కాశీనాథ్, కరణం గణేష్,రఘుపతి,వీరేశం, మురళీ,నరేందర్, అన్నం మహేష్, కొండి శ్రీనివాస్, స్టాలిన్ నర్సింలు,నాగార్జున, సోమ ప్రవీణ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న మద్దిశెట్టి కృపారావు

**దమ్మపేట డిసెంబర్ 17 తెలుగు వెలుగు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో సరోజినీ పురం గ్రామానికి చెందిన మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ వర్కర్స్ మేనేజింగ్ డైరెక్టర్ మద్దిసేటి సామేలు తన కుమారునికి ప్రత్యేక జన్మదిన వేడుకలకు తజ్ఞతలు తెలియజేశారు,
అదేవిధంగా ఎప్పుడు ఆనందంగా ఆరోగ్యంగా ధైర్యంగా ఉండాలని కోరుతున్నానని తెలిపారు,

# నేర నియంత్రణలో 'సరిహద్దులు' చూడొద్దు

**'జీరో డిలే' విధానం పక్కాగా అమలు చేయాలి**
**హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్**
**మూడు కమిషనరేట్ల ఉన్నతాధికారుల సమన్వయ సమావేశం**



హైదరాబాద్ మహానగర పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ విషయంలో పోలీస్ స్టేషన్ల పరిధులు, కమిషనరేట్ల సరిహద్దులు అడ్డుకాకూడదని నగర సీపీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ అన్నారు. బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు, నేరం జరిగిన వెంటనే స్పందించేందుకు 'జీరో డిలే' విధానాన్ని క్షేత్రస్థాయిలో మరింత పకడ్బందీగా అమలు చేయాలని ఆయన చెప్పారు.

హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వేదికగా బుధవారం మూడు కమిషనరేట్ల కీలక సమన్వయ సమావేశం జరిగింది.

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో సైబరాబాద్ సీపీ శ్రీ అవినాష్ మహంతి, ఐపీఎస్, రాచకొండ సీపీ శ్రీ సుధీర్‌బాబు, ఐపీఎస్ పాల్గొన్నారు. నగర భద్రత, ట్రాఫిక్ సమస్యలు, నేరస్థుల కదలికలపై సుదీర్ఘంగా చర్చించారు.

సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్న ప్రస్తుత తరుణంలో నేరస్తులు ఒక కమిషనరేట్ పరిధిలో నేరం చేసి, మరో కమిషనరేట్ పరిధిలోకి వెళ్తున్నారని ఉన్నతాధికారుల దృష్టికి క్షేత్రస్థాయి అధికారులు తీసుకువచ్చారు. పరిధుల పేరుతో పోలీసులు కాలయాపన చేయడం వల్ల నేరస్తులు తప్పించుకునే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో కింది స్థాయి సిబ్బంది మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూడాలని నగర సీపీ సజ్జనర్ అన్నారు. నేరం ఎక్కడ జరిగినా, ఏ కమిషనరేట్ పరిధి అన్నది చూడకుండా సమీపంలోని పోలీసులు వెంటనే స్పందించాలన్నారు.

రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై మూడు కమిషనరేట్ల పోలీసులు ఉమ్మడి నిఘా ఉంచాలని, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలన్నారు. రౌడీ షీటర్లు, నేరస్థులు తరచుగా తమ నివాసాలను మారుస్తున్నారని, వారి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా పక్కా సమాచార మార్పిడి ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.

నేరాలతో పాటు నగరంలో ట్రాఫిక్ నిర్వహణపైనా సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూడు కమిషనరేట్ల పరిధిలో నిబంధనలను కఠినంగా అమలు చేయాలని నిర్ణయించారు.

నగరంలోకి వచ్చే భారీ వాహనాల 'నో ఎంట్రీ' సమయాలను ఒకేలా అమలు చేయాలని, ముఖ్యంగా పీక్ అవర్స్‌లో ఈ వాహనాలు రోడ్లపైకి రాకుండా, నగరం వెలుపలే నిలువరించాలని అన్నారు.

వారాంతాల్లో మందుబాబులు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తప్పించుకోకుండా, మూడు కమిషనరేట్ల పరిధిలో ఏకకాలంలో ఉమ్మడి తనిఖీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

వాహనదారుల పెండింగ్ చలానాల వసూలు కోసం మూడు కమిషనరేట్ల పరిధిలో ఏకకాలంలో 'స్పెషల్ డ్రైవ్'లు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

సరిహద్దు జంక్షన్ల వద్ద సిగ్నల్ టైమింగ్స్ విషయంలో రెండు కమిషనరేట్ల ట్రాఫిక్ పోలీసులు రియల్ టైమ్ గా సమన్వయంతో పనిచేయాలని, దీనివల్ల వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతాయని స్పష్టం చేశారు.

హైదరాబాద్ నగరంలో ప్రైవేట్ ట్రావెల్ బస్సుల వల్ల ట్రాఫిక్ సమస్యలు జటిలమవుతున్నాయని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా సమన్వయంతో అడుగులు వేయాలన్నారు.

"నేరస్తులకు సరిహద్దులు ఉండనప్పుడు, పోలీసులకు కూడా ఉండకూడదు. బాధితులకు తక్షణ న్యాయం అందించే 'జీరో డిలే' విధానమే మనకు ముఖ్యం. మూడు కమిషనరేట్లు వేరైనా మన లక్ష్యం 'సేఫ్ హైదరాబాద్' ఒక్కటే. సాంకేతికతను వినియోగించుకుంటూ మూడు కమిషనరేట్ల పోలీసులు 'సింగిల్ ఫోర్స్'లా పనిచేస్తేనే నేరాలను పూర్తిగా అరికట్టగలం. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎక్కడ దాక్కున్నా వదిలే ప్రసక్తే లేదు," అని నగర సీపీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ హెచ్చరించారు.

సైబరాబాద్ సీపీ శ్రీ అవినాష్ మహంతి, ఐపీఎస్ మాట్లాడుతూ.. హైదరాబాద్ మహానగరం శరవేగంగా విస్తరిస్తోందని, ముఖ్యంగా ఐటీ కారిడార్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, నేరాల కట్టడికి మూడు కమిషనరేట్ల సమన్వయం అత్యవసరమని అన్నారు. అధునాతన సాంకేతికతను, సీసీటీవీ నెట్‌వర్క్‌ను అనుసంధానించడం ద్వారా నేరస్తుల కదలికలను రియల్ టైమ్‌లో పసిగట్టవచ్చని అన్నారు.

రాచకొండ సీపీ సుధీర్ బాబు, ఐపీఎస్ మాట్లాడుతూ.. హైదరాబాద్ మహానగరంలో నేరాల నియంత్రణకు జాయింట్ టీమ్స్ ని ఏర్పాటు చేసి.. మూడు కమిషనరేట్లు సమన్వయంతో పని చేయాలన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచడంలోనూ, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలోనూ సమాచార మార్పిడి కీలకమని గుర్తు చేశారు.

ఈ సమావేశంలో అదనపు సీపీ ఎం.శ్రీనివాసులు, జాయింట్ సీపీలు తఫ్సీర్ ఇక్బాల్, జోయల్ డెవిస్, గజరావు భూపాల్ తో పాటు మూడు కమిషనరేట్లకు చెందిన డీసీపీలు పాల్గొన్నారు.

## మూడో విడత ఫలితాల్లోనూ కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది

**పంచాయతీ ఎన్నికలు-2025 మూడో విడత ఫలితాల్లోనూ కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగిందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ హర్షం**

పల్లెలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాయ ని

ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అని

మూడో విడత సర్పంచ్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులే ఘన విజయం సాధించడం గ్రామీణ ఓటర్లు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై వ్యక్తం చేసిన విశ్వాసానికి స్పష్టమైన ప్రతిబింబం

పంచాయతీ ఎన్నికల మూడో విడత ఫలితాలు ప్రతిపక్షాలకు చెంపపెట్టులా మారాయ ని

తెలంగాణ గ్రామీణ రాజకీయాల్లో స్పష్టమైన మార్పుకు ఇవి సంకేతం

పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు

ఈ విజయం వెనుక సమన్వయంతో కూడిన బలమైన ప్రచార వ్యూహాలే ప్రధాన కారణం

మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను ఒకే వేదికపై సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు విస్తరించిన ప్రచారం పార్టీకి అనుకూలంగా మారిం దని

ప్రజల ఆశయాలకు అద్దం పట్టే విధంగా వచ్చిన ఈ తీర్పు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల గ్రామీణ ప్రజల్లో ఏర్పడిన సంతృప్తిని మరోసారి రుజువు చేసింద ని

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా అమలవుతున్న ప్రజాపాలన, సంక్షేమ, అభివృద్ధి పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్న తీరు... ఈ ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోంద ని అన్నారు

సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయపరిచిన ప్రజాపాలన ప్రభుత్వం ప్రజల్లో బలమైన నమ్మకాన్ని కలిగించిందని చెప్పారు.

గ్రామస్థాయి సమస్యలను గుర్తించి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు అనుకూలంగా మారింద ని అన్నారు

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తీసుకుంటున్న నిర్ణయాలు గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్‌పై విశ్వాసాన్ని మరింత పెంచాయ ని

ప్రజలను నేరుగా కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధానం పార్టీ బలాన్ని పటిష్టం చేస్తోంద ని తెలిపారు

"సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి" అనే నినాదానికి ప్రజలు పట్టం కట్టారని, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఘన విజయం దీనికి స్పష్టమైన ప్రతీక అని మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం గ్రామ పాలనా వ్యవస్థలో కొత్త దిశను సూచిస్తోంద ని

పంచాయతీ ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా ప్రతిఫలించింద ని

గ్రామీణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని నిర్ణయాలు తీసుకుంటున్న తీరు తెలంగాణలో నూతన రాజకీయ సంస్కృతికి నాంది పలుకుతోందని టీపీసీసీ అధ్యక్షుడు వ్యాఖ్యానించారు.

ఈ విజయం పార్టీపై మరింత బాధ్యతను పెంచిందని, గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంద ని అన్నారు

పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి ప్రాధాన్యత కేంద్రంగా మార్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుంద ని

సర్పంచ్ ఎన్నికల తొలి, రెండో, మూడో విడతల ఫలితాలు ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై గ్రామీణ స్థాయిలో ఏర్పడిన అనుకూల వాతావరణానికి అద్దం పడుతున్నాయి

ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి మార్గదర్శకంగా నిలుస్తుంద ని అన్నారు

ఋఋఋ–

## తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏఎన్ఆర్ కళాశాల కోసం 2 కోట్ల స్కాలర్‌షిప్ ఫండ్ ని అనౌన్స్ చేసిన నాగార్జున అక్కినేని

కింగ్ నాగార్జున అక్కినేని కృష్ణా జిల్లా గుడివాడలోని ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులు, సిబ్బంది, హాజరైన వారందరికీ ఒక చిరస్మరణీయ క్షణాన్ని అందించారు.

ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ,.. తన తల్లిదండ్రులైన అక్కినేని నాగేశ్వరరావు, అన్నపూర్ణ అక్కినేని జ్ఞాపకార్థం అక్కినేని కుటుంబం ఏఎన్ఆర్ కళాశాలలో 2 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్ నిధిని ఏర్పాటు చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ నిర్ణయం తాను, తన సోదరి సుశీల, సోదరుడు వెంకట్, మొత్తం ఏఎన్ఆర్ కుటుంబం కలిసి తీసుకున్నట్లు తెలిపారు.

"ఈ నిధిని సరైన పద్ధతిలో అమలు చేయడానికి మేము ఏఎన్ఆర్ కళాశాల యాజమాన్యంతో కలిసి పని చేస్తాము. సంవత్సరాల క్రితం మా నాన్నగారు ఈ సంస్థకు లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు, ఆయన వారసత్వాన్ని కొనసాగించడం మా బాధ్యత.

ఈ ప్రకటనకు విద్యార్థులు, అధ్యాపకుల నుంచి కరతాళ ధ్వనులు లభించాయి. ఇది కేవలం కుటుంబం యొక్క ఉదారతను మాత్రమే కాకుండా, విద్య, సమాజ సేవతో వారికి ఉన్న శాశ్వత అనుబంధాన్ని కూడా చాటింది.

## హైదరాబాద్ లో ఈనెల 20 ,21 తేదీల్లో ఉప రాష్ట్రపతి పర్యటన



భారత ఉప రాష్ట్రపతి సి.పీ. రాధ కృష్ణన్ హైదరాబాద్ లో ఈనెల 20 ,21 తేదీల్లో పర్యటించనున్నారు. డిసెంబర్ 20 వ తేదీన శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకొని అక్కడనుండి నేరుగా రామోజీ ఫిలిం సిటీ కి వెళ్తారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ ల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొని అక్కడనుండి లోక్ భవన్ లో రాత్రి బస చేస్తారు. 21 వ తేదీ ఉదయం కన్హా శాంతి వనంలో ఏర్పాటుచేసిన ప్రపంచ ధ్యాన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని అక్కడినుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకొని న్యూఢిల్లీ తిరిగి వెళ్తారు. కాగా, ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సంబంధిత ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. బందోబస్తు ఏర్పాట్లు, ఉప రాష్ట్రపతి ప్రయాణించే మార్గంలో రహదారుల నిర్వహణ, ప్రోటోకాల్ తదితర ఏర్పాట్లపై సమీక్షించారు. ఉప రాష్ట్ర పతి పర్యటనకు ఏ విధమైన లోటు జరగాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు

# నూతన హైకోర్టు భవన నిర్మాణ పనులను పరిశీలించిన స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్

రాష్ట్ర ప్రభుత్వం రాజేంద్రనగర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవన నిర్మాణ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్లు మరియు భవనాల శాఖ (%ఖ, =ఉదీ%) స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్లు రాజేశ్వర్ రెడ్డి, లింగారెడ్డి క్షేత్రస్థాయి ఇంజనీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు మరియు కన్సల్టెంట్లు పాల్గొన్నారు.



పనుల పురోగతిని సమీక్షించిన అనంతరం, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంబంధిత అధికారులకు మరియు సంస్థలకు కీలక ఆదేశాలను జారీ చేశారు. సుమారు రూ. 2583.00 కోట్లు వ్యయంతో 36.52 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న హైకోర్టు భవనం రాష్ట్ర ఐకానిక్ బిల్డింగ్ లా ఉండాలని,అధికారులు అందుకు తగ్గట్టుగా మనసుపెట్టి పనిచేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

"పనుల్లో జాప్యం కలగకుండా ఉండటానికి, కన్సల్టెంట్లు డ్రాయింగ్ షెడ్యూల్‌ను ముందుగానే అందించాలి. దీనివల్ల కాంట్రాక్ట్ సంస్థ అవసరమైన సిబ్బందిని, యంత్రాలను మరియు సామగ్రిని సిద్ధం చేసుకోవడానికి వీలవుతుంది. కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థను ఆదేశించారు." పనుల పురోగతిపై శాఖా పరమైన అధికారులు కన్సల్టెంట్ మరియు కాంట్రాక్టర్‌తో తరచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జ్యుడీషియల్ అధికారుల సూచనల మేరకు సవరించిన ప్లాన్లను వెంటనే సిద్ధం చేసి అనుమతులు తీసుకోవాలని కన్సల్టెంట్లను ఆదేశించారు. అలాగే, జోన్ 2కి సంబంధించిన అటవీ శాఖ అనుమతులను (%ఖీశీతీవర్ ఎశ్రీఋతీఋఅఎవం%) త్వరితగతిన పూర్తి చేయాలని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ చీఫ్ ఇంజనీర్‌కు సూచించారు.

తెలుగు-వెలుగు
గురువారం డిసెంబర్ 18 2025

# నేలటూరు ఏపీ జెన్‌కో సమస్యలపై మంత్రికి వినతి

- గ్రామ తరలింపు, భూసేకరణపై సానుకూల స్పందన
- నిర్వాసితులకు ఉద్యోగాలు, కార్మికుల క్రమబద్ధీకరణ
- అర్హత, సీనియారిటీ ఆధారంగా గ్రేడ్ల మార్పు
- సోమిరెడ్డి ఆధ్వర్యంలో అమరావతిలో చర్చలు
- నేలటూరు ప్రజలు, కార్మికుల కృతజ్ఞతలు



విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అమరావతి, డిసెంబర్ 17**

సర్వేపల్లి శాసనసభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అధ్యక్షతన అమరావతిలోని క్యాంప్ కార్యాలయంలో నేలటూరు ఏపీ జెన్‌కో సమస్యలపై వాడివేడిగా చర్చలు జరిపారు. మంత్రి, జెన్‌కో ఎండి, డైరెక్టర్ల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో ప్రధానంగా గ్రామం తరలింపు, ఎస్సీ కాలనీ, పాలెం పునరావాసం కోసం భూసేకరణ చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఏపీ జెన్‌కో భూనిర్వాసిత కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు, పర్మినెంట్ ఉద్యోగాలు, విద్యా అర్హత, సీనియారిటీ ఆధారంగా గ్రేడ్ల మార్పు, మిగిలిపోయిన ల్యాండ్ లూజర్లకు అవకాశం కల్పించడంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్, కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

**సోమిరెడ్డికి గ్రామస్థుల ధన్యవాదాలు**

నేలటూరు గ్రామ పంచాయతీ ప్రజల సమస్యలను రాజధాని అమరావతికి తీసుకెళ్లి, మంత్రి దృష్టికి తెచ్చి పరిష్కరించేలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి గ్రామ ప్రజలు, ఏపీ జెన్‌కో నిర్వాసిత కాంట్రాక్ట్ కార్మికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ పట్ల బాధ్యతగా వ్యవహరిస్తున్న ప్రజా నాయకుడికి వారు కృతజ్ఞతలు తెలిపినట్లు పేర్కొన్నారు.

# రైల్వే లగేజీ పరిమితులపై ఎంపీ వేమిరెడ్డి ప్రశ్న

- నిర్దేశిత పరిమితి మించితే అదనపు ఛార్జీలు తప్పవు
- స్టేషన్లలో భద్రతా తనిఖీలు, నిఘా పటిష్ఠం
- వ్యాపార వస్తువుల తరలింపుపై రైల్వే శాఖ నిషేధం
- ప్రయాణికుల రక్షణకు ఆర్పీఎఫ్, జీఆర్పీ సమన్వయం
- ఎంపీ వేమిరెడ్డికి కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానం



నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్

**ఢిల్లీ ప్రతినిధి, డిసెంబర్ 17**

రైల్వే ప్రయాణికులు తమ వెంట తెచ్చే లగేజీ పరిమితులు, స్టేషన్లలో స్కానింగ్ చర్యలపై రెడ్డి ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి అడిగిన ప్రశ్నలకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం కంపార్ట్‌మెంట్ల లోపల సామాను తీసుకెళ్లడానికి తరగతి వారీగా గరిష్ట పరిమితి ఉందని మంత్రి తెలిపారు. ఉచిత భత్యం కంటే ఎక్కువ లగేజీ ఉంటే, దానికి 1.5 రెట్లు ఛార్జీలు చెల్లించి గరిష్ట పరిమితి వరకు అనుమతించవచ్చని పేర్కొన్నారు. 100%ఇ60ఇ%25 సెంటీమీటర్ల కొలతలు మించిన ట్రంకులు, పెట్టెలను కంపార్ట్‌మెంట్లలో కాకుండా పార్శిల్ వ్యాన్లలో బుక్ చేయాల్సి ఉంటుందని వివరించారు. ముఖ్యంగా వ్యాపార వస్తువులను కంపార్ట్‌మెంట్ల లోపలికి అనుమతించబోమని స్పష్టం చేశారు.

రైల్వేలలో నేరాల నివారణ, శాంతిభద్రతల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని, ప్రభుత్వ రైల్వే పోలీస్, స్థానిక పోలీసులు ఈ విధులను నిర్వహిస్తారని మంత్రి తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన భద్రత కల్పించేందుకు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) వీరికి మద్దతు ఇస్తుందన్నారు. హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్లతో ఆర్పీఎఫ్ సిబ్బంది తనిఖీలు చేస్తారని, లోహ, నిషేధిత వస్తువులను గుర్తించడానికి ప్రవేశ ద్వారాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేశామని వివరించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా కదలికలను పరిశీలిస్తూ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ప్రయాణికులకు భద్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

# విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు

- నిరుపేదలకు స్వయం ఉపాధి కల్పనే లక్ష్యం
- చిన్న పెట్టుబడితో గౌరవప్రదమైన జీవనోపాధి
- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చేతుల మీదుగా పంపిణీ
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో సాయం







**నెల్లూరు ప్రతినిధి, డిసెంబర్ 17**

పండ్లు, కూరగాయలు వంటి చిరు వ్యాపారాలు చేసుకునే నిరుపేదలు తోపుడు బండ్ల ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని విపిఆర్ నివాసంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదుగురు చిరు వ్యాపారులకు ఆమె తోపుడు బండ్లు పంపిణీ చేశారు. కోవూరు నియోజకవర్గంలోని కొడవలూరు, బుచ్చి, కోవూరు మండలాల్లో ఒక్కొక్కరికి, ఇందుకూరుపేట మండలం ముదివర్తిలో ఇద్దరికి ఈ బండ్లను అందజేశారు. నిరుపేదలు ఆత్మాభిమానంతో తమ కాళ్ల మీద తాము నిలబడేలా చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో చేపట్టిన ఈ చిరు సాయం లబ్ధిదారుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. తోపుడు బండ్లు అందుకున్న వ్యాపారులు ఎంపీ, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, టీడీపీ మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, కౌన్సిలర్ లక్ష్మికాంతమ్మ, నాయకులు జెట్టి మదన్ కుమార్ రెడ్డి, కరకట్ట మల్లికార్జున, బత్తల రమేష్, బండి కిరణ్ పాల్గొన్నారు.

# అంగన్వాడీల సేవలు అమూల్యం: ఎమ్మెల్యే వేమిరెడ్డి

- అంగన్వాడీలకు 320 శాంసంగ్ 5జీ స్మార్ట్ ఫోన్ల పంపిణీ
- పదవీ విరమణ చేసిన వారికి లక్ష రూపాయల గ్రాట్యుటీ
- గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర
- కూటమి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- వైసీపీ పెట్టిన అక్రమ కేసుల ఎత్తివేతకు చొరవ







**కోవూరు ఆర్ సి, డిసెంబర్ 17**

అంగన్వాడీ కార్యకర్తల సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. కోవూరు ఐసీడీఎస్ కార్యాలయంలో నాలుగు మండలాల అంగన్వాడీలకు 5జీ స్మార్ట్ ఫోన్లు అందజేసే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణీలకు పౌష్టికాహారం, బాలింతలకు సూచనలు ఇస్తూ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించే అంగన్వాడీల బాధ్యత గొప్పదన్నారు. గత ప్రభుత్వ అక్రమ కేసులపై అసెంబ్లీలో గళం విప్పానని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అంగన్వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్ కింద లక్ష రూపాయలు, ఆయాలకు 60 వేల గ్రాట్యుటీ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. పోషణ్ ట్రాకర్ యాప్ అప్‌డేట్ కోసం కోవూరు నియోజకవర్గంలో 320 శాంసంగ్ 5జీ ఫోన్లు పంపిణీ చేశారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ హెనా సుజన్, సీడీపీఓ శారద, తహసీల్దార్ సుబ్బయ్య, ఎంపీడీఓ శ్రీహరి రెడ్డి, జెట్టి రాజగోపాల్ రెడ్డి, తిరుమూరు అశోక్ రెడ్డి, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.

# కొండ బిట్రగుంట వద్ద అండర్ పాస్, రామాయపట్నం పోర్టుకు రహదారి అనుసంధానం

- ముంగమూరు తోటల సెంటర్ వద్ద వాహనాల రాకపోకలకు వీలుగా వెహికల్ అండర్ పాస్
- రామాయపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టుకు అదనపు జాతీయ రహదారి కనెక్టివిటీ
- కొండ బిట్రగుంటను బ్లాక్ స్పాట్ గా గుర్తించి భక్తుల రక్షణకు చర్యలు తీసుకోవాలి
- గ్రానైట్ ఎగుమతులకు తక్కువ ఖర్చుతో కూడిన రవాణా సదుపాయం
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వినతి
- ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం



**ఢిల్లీ ప్రతినిధి, డిసెంబర్ 17 మార్గ నిర్దేశం దినపత్రిక :**

నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలోని ప్రసిద్ధ కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ భక్తుల రక్షణార్థం జాతీయ రహదారి-16పై ముంగమూరు తోటల సెంటర్ వద్ద వెహికల్ అండర్ పాస్ ఏర్పాటు చేయాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. చిన్న తిరుమలగా పేరుగాంచిన ఈ ఆలయానికి నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారని, ముంగమూరు తోటల జంక్షన్ వద్ద ప్రమాదాలు జరిగి గత కొన్నేళ్లలో 500 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని వివరించారు. ఈ ప్రాంతాన్ని బ్లాక్ స్పాట్ గా గుర్తించి భక్తుల రక్షణకు శాశ్వత చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

రామాయపట్నం పోర్టుకు రహదారి కనెక్టివిటీ

రామాయపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టు అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి కోసం రెండు అదనపు కనెక్టివిటీ మార్గాలను మంజూరు చేయాలని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. రామాయపట్నం పోర్టు నుంచి జాతీయ రహదారి-16 వరకు, అక్కడి నుంచి ఎన్ హెచ్-167బీజీ వరకు 24 కిలోమీటర్ల మేర రహదారిని అభివృద్ధి చేయాలని కోరారు. దీనివల్ల దక్షిణ, పశ్చిమ ప్రాంతాల నుంచి సరుకు రవాణా సులభతరం అవుతుందని తెలిపారు. అలాగే ఒంగోలు వైపు నుండి ఎన్ హెచ్-167బీ వరకు మరో 15 కిలోమీటర్ల రహదారి ఏర్పాటు చేయాలన్నారు. ఈ అనుసంధానం వల్ల చీమకుర్తి నుంచి ఎగుమతి అయ్యే గెలాక్సీ గ్రానైట్ రవాణా ఖర్చు తగ్గుతుందని, విదేశీ మారక ద్రవ్యం పెరుగుతుందని వివరించారు. ఎంపీ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందిస్తూ, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్‌తో ఎంపీ వేమిరెడ్డి భేటీ

**ఢిల్లీలో ఉపరాష్ట్రపతిని సన్మానించిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**వివిధ అంశాలపై చర్చ, శ్రీవారి ప్రసాదాల అందజేత**

**ఢిల్లీ ప్రతినిధి, డిసెంబర్ 17**

భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్‌ను నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఢిల్లీలోని ఉపరాష్ట్రపతి కార్యాలయానికి వెళ్లిన ఎంపీ వేమిరెడ్డి, ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీవారి ప్రసాదాలు అందజేశారు. ఈ భేటీలో ఎంపీ వేమిరెడ్డి ఉపరాష్ట్రపతితో పలు వివిధ అంశాలపై చర్చించారు.



# పర్యావరణం పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి





**ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించి ప్రకృతిని కాపాడాలి**

**ఎన్ఆర్ఐ విద్యార్థి శ్రీరామ్ భీమరాజు పుస్తకాల పంపిణీ**

**నెల్లూరు నగరం, డిసెంబర్ 17 మార్గ నిర్దేశం దినపత్రిక :**

స్థానిక ఎమ్మెస్సెమ్ హైస్కూల్‌లో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ ఆధ్వర్యంలో పర్యావరణ అవగాహన పుస్తకాల పంపిణీ జరిగింది. మాజీ కార్పొరేటర్ కోటంరెడ్డి సంధ్య పాల్గొని పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణంపై పుస్తకం రాసిన ఎన్ఆర్ఐ విద్యార్థి శ్రీరామ్ భీమరాజును అభినందించారు. విద్యార్థులు ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని, ప్లాస్టిక్ బాటిళ్లకు బదులు మెటల్ బాటిల్స్ వాడాలని సూచించారు. ప్లాస్టిక్ వల్ల క్యాన్సర్ ప్రబలే అవకాశం ఉందని, విద్యార్థులు చైతన్యవంతులై తోటి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు.

ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా శ్రీరామ్ ఈ పుస్తకాన్ని రూపొందించారని తెలిపారు. జర్నలిస్ట్ రఘునాథ్ సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. హెచ్ఎం మురళీకృష్ణ మాట్లాడుతూ పుస్తకంలోని సమాచారాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల హనుమంతరావు, అంచూరు శ్రీనివాసులు నాయుడు, పసుపులేటి మల్లికార్జునరావు, సుభాన్ భాష, ఆమంచర్ల ప్రభాకర్, నవులూరు శ్రీకృష్ణ, జీవీ రెడ్డి, శ్రీనివాసరావు, మోహన్ నాయుడు, శ్రీహరి, ఫణి, గౌసియా, అలీ, చంద్రశేఖర్, విశ్వం, రషీద్, నాగార్జున పాల్గొన్నారు.

## ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టంపై కార్యదర్శులకు శిక్షణ

- ప్రతి ఇంటి సామాజిక, ఆర్థిక స్థితిగతులపై సర్వే
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం
- కమిషనర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం





రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశాల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ కార్యదర్శులకు మాస్టర్ ట్రైనర్స్ ఆధ్వర్యంలో కస్తూరిబా కళాక్షేత్రంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టంపై బుధవారం రెండు విడతల్లో శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రతి వార్డు సచివాలయ కార్యదర్శి తమ పరిధిలో ఇంటింటికీ తిరిగి సభ్యుల పూర్తి సామాజిక, ఆర్థిక పరిస్థితి, కులం, ఇతర వివరాలను సర్వే చేసి నివేదిక అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడానికి ఈ వ్యవస్థ నిర్దేశించబడిందని వివరించారు. శిక్షణ ద్వారా అవగాహన పెంచుకొని సర్వేలో చురుగ్గా పాల్గొనాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సూపరింటెండెంట్లు నరేంద్ర, నాగేశ్వరరావు, మాస్టర్ ట్రైనర్స్, వార్డు సచివాలయ అన్ని విభాగాల కార్యదర్శులు పాల్గొన్నారు.

**అమరావతి లోని సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



తెలుగు-వెలుగు

గురువారం డిసెంబర్ 18 2025

# ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తిని పెంచాలి

- పరిశ్రమల స్థాపనతో యువతకు ఉపాధి కల్పన
- రెవెన్యూ, భూసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం
- జీరో పావర్టీ, జీడీపీ వృద్ధిపై సీఎం దిశానిర్దేశం




**ఒంగోలు కలెక్టరేట్, డిసెంబర్ 17**
ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తిని పెంచి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. బుధవారం అమరావతి సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరువ చేయాలని, జిల్లాలో వినూత్న కార్యక్రమాలతో అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా పనిచేయాలన్నారు. రెవెన్యూ, భూసమస్యలు, ప్రజల రక్షణ, జీరో పావర్టీ, పెన్షన్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. జిల్లా స్థాయి ప్రధాన సమస్యలు పరిష్కరిస్తే జీడీపీ రేటు పెరుగుతుందని పేర్కొన్నారు. ఒంగోలు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, విద్యుత్ శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పానకాల రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా రవాణా శాఖ అధికారి సుశీల పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణ కేంద్రాలపై ఎంపీ మాగుంట ఆరా

- యువతకు ఉపాధి, నైపుణ్యాల పెంపుపై కేంద్ర మంత్రి వివరణ
- ఆంధ్రప్రదేశ్‌లో 2,154 నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటు
- ప్రకాశం జిల్లాలో 39 కేంద్రాల ద్వారా శిక్షణ
- పీఏసీ సమీక్షా సమావేశంలో పాల్గొన్న మాగుంట




**ఢిల్లీ ప్రతినిధి, డిసెంబర్ 17**
గ్రామీణ పేద యువత కోసం ఏర్పాటు చేసిన నైపుణ్య కేంద్రాలు, శిక్షణ, కోర్సులపై ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి పార్లమెంటులో ప్రశ్నించారు. దీనికి కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి సమాధానమిస్తూ, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న యువతకు ఉపాధి కల్పించడమే ఈ కేంద్రాల లక్ష్యమని తెలిపారు. పీఎం కౌశల్ వికాస్ యోజన, జన్ శిక్షన్ సంస్థాన్ వంటి పథకాల ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 90,648 కేంద్రాలు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో 2,154, ప్రకాశం జిల్లాలో 39 కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో లక్షలాది మంది అభ్యర్థులు నైపుణ్య శిక్షణ పొందారని వివరించారు. అంతర్జాతీయ సంస్థల సహకారంతో ప్రపంచ అవసరాలకు తగ్గట్టుగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కాగా, ఢిల్లీలో కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) సమీక్షా సమావేశంలో కమిటీ సభ్యుడిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి

# క్రీడాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రం తీర్చిదిద్దడమే లక్ష్యం




- క్రీడా రంగానికి ప్రభుత్వ ప్రోత్సాహం
- ఉద్యోగాల్లో 3 శాతం రిజర్వేషన్లు
- పరీక్షలు లేకుండా క్రీడాకారులకు నియామకాలు
- మెగా డీఎస్సీలో 421 మందికి కొలువులు
- ఫెన్సింగ్ అసోసియేషన్ గుర్తింపుపై స్పష్టత



**ఒంగోలు, డిసెంబర్ 17**
రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఛైర్మన్ ఏ.రవినాయుడు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి ఒంగోలులోని పి.ఆనంద్ ఇండోర్ స్టేడియంను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవినాయుడు మాట్లాడుతూ 2014లో అప్పటి ప్రభుత్వం క్రీడా పాలసీ తీసుకువచ్చి ప్రాధాన్యత ఇచ్చిందని, గత ప్రభుత్వం క్రీడా రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం క్రీడలు, క్రీడాకారులకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. క్రీడాకారులకు ఉద్యోగాల్లో 3 శాతం రిజర్వేషన్ కల్పించామని, ఎటువంటి పరీక్షలు లేకుండా ఉద్యోగాలు ఇస్తున్నామని వివరించారు. మెగా డీఎస్సీలో 421 మంది క్రీడాకారులకు ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలో ఫెన్సింగ్ అసోసియేషన్ కు గుర్తింపు లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# పోలియో నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- 21న ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు
- మున్సిపల్ కమిషనర్ శ్రీలక్ష్మి గోడపత్రిక ఆవిష్కరణ
- సమీప సచివాలయాల్లో పోలియో చుక్కల పంపిణీ
- తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశం






**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్ 17**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ ఆదివారం నిర్వహించనున్న పోలియో దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీలక్ష్మి తెలిపారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రతినిధులతో కలిసి కార్యక్రమ గోడపత్రికను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఐదేళ్ల లోపు వయసు కలిగిన చిన్నారులందరికీ తప్పనిసరిగా సమీప సచివాలయాల్లో పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో మహమ్మారిని నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, డాక్టర్ జిజియా, డీపీఎంఓ డాక్టర్ సునీల్, డిఎస్ఓ మల్లికార్జునరావు, అర్బన్ మెడికల్ ఆఫీసర్లు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు

- రైతులు ఆందోళన చెందవద్దు
- నిర్ణీత ధరలకే ఎరువుల విక్రయం
- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు
- నానో ఎరువుల వినియోగంపై ప్రోత్సాహం
- అవసరానికి మించి అందుబాటులో నిల్వలు



**నెల్లూరు, డిసెంబర్ 17**
నెల్లూరు జిల్లాలో రబీ సీజన్ కు అవసరమైన యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి పి. సత్యవాణి తెలిపారు. జిల్లాకు 94,383 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటికే 52,173 మెట్రిక్ టన్నుల సరఫరా జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్ఎస్‌కేలు, సొసైటీలు, గోదాముల్లో 18,710 మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయని వివరించారు. దేశీయ ఉత్పత్తి, విదేశీ దిగుమతులు సంతృప్తికరంగా ఉన్నందున కొరత ఉండదని రైతులు నిశ్చింతగా ఉండవచ్చని తెలిపారు. సాంప్రదాయ ఎరువులకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా, నానో డిఏపి వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. రైతులు నిర్ణీత ధరకే కొనుగోలు చేసి రసీదు పొందాలని సూచించారు. అధిక ధరలకు విక్రయించినా, కృత్రిమ కొరత సృష్టించినా డీలర్ల లైసెన్సులు రద్దు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సౌత్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తనిఖీ

- నేర నియంత్రణకు సమన్వయం
- ప్రమాదాల నివారణకు చర్యలు
- ప్రజలకు అసౌకర్యం కలగకూడదు
- నిరంతర నిఘా, అవగాహన
- సిబ్బంది ఆరోగ్యంపై ఆరా




**నెల్లూరు క్రైం, డిసెంబర్ 17**
నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల నెల్లూరు సౌత్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ మ్యాప్, పరిసరాలు, రికార్డులను పరిశీలించి స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సౌత్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ పాయింట్లు, హిట్ అండ్ రన్ కేసులు, ప్రమాదాల నివారణ చర్యలు, యూ టర్న్ పాయింట్లు, పార్కింగ్ ప్రాంతాలు, రాంగ్ పార్కింగ్, బారికేడింగ్, వన్ వే, ఆటోల కదలికలు, ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక పోలీసులు, ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతోనే నేర నియంత్రణ సాధ్యమని తెలిపారు. అత్యవసర కార్యకలాపాలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ పోలీసులు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. సిబ్బందిని నియమించిన ప్రాంతాల్లోనే ఉంటూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ పై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, డీహైడ్రేషన్ బారిన పడకుండా తగినంత నీరు తాగాలని సూచించారు.

# గణతంత్ర వేడుకల పరేడ్‌కు స్నేహ భావన ఎంపిక

- విక్రమ సింహపురి వర్సిటీ కీర్తి పతాకం
- ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం
- ఉపకులపతి అల్లం శ్రీనివాసరావు అభినందనలు
- కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ప్రతిభ
- జాతీయ స్థాయిలో వీఎస్‌యూ ఘనత



**వెంకటాచలం, డిసెంబర్ 17 మార్గ నిర్దేశం దినపత్రిక :**
జాతీయ స్థాయిలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం మరోసారి తన ప్రతిభను చాటింది. 2026లో న్యూఢిల్లీలో జరగనున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించేందుకు నెల్లూరు డీకే ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కె. స్నేహ భావన ఎంపికయ్యారు. ఈ ఘనత సాధించిన స్నేహ భావనను బుధవారం విశ్వవిద్యాలయ పరిపాలనా భవనంలో ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు సన్మానించి అభినందనలు తెలిపారు. గత కొన్నేళ్లుగా వీఎస్‌యూ విద్యార్థులు వరుసగా ఈ ప్రతిష్టాత్మక పరేడ్‌కు ఎంపికవుతూ పరంపరను కొనసాగిస్తున్నారు. 2024లో ఎస్. అనిత, కె. చందన, 2025లో ఎల్. తేజస్వి రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించగా, ఇప్పుడు స్నేహ భావన ఆ గౌరవాన్ని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కె సునీత, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ అల్లం ఉదయ శంకర్, డీకే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. గిరి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సత్యనారాయణ, ఇతర సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు.

# మర్రిపాడు సెంటర్లో సిఐటియు జెండా ఆవిష్కరణ.

**ఆల్ ఇండియా మహాసభలు సమావేశాలు.**




**మర్రిపాడు డిసెంబర్ 17**
మర్రిపాడు మండల కేంద్రంలోని సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు సందర్భంగా మర్రిపాడు సెంటర్లో సిఐటియు జెండాను అంగన్వాడి మర్రిపాడు సెక్టార్ లీడర్ టి లక్ష్మి చేతుల మీదుగా జండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు కొండమూరి హజరత్ గారు మాట్లాడుతూ సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు విశాఖపట్నంలో అంగరంగ వైభవంగా 2025 డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4 దాకా జరగనున్నాయి ఈ మహాసభలకు దేశం నలుమూలల నుంచి గాక ఎనిమిది దేశాల నుంచి ప్రముఖ కార్మిక సంఘాల నాయకులు విచ్చేయుచున్నారు. కావున అన్ని ప్రజా సంఘాల కార్మికులు, కర్షకులు, మేధావులు వేలాదిగా తరలివచ్చేసి సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు గుండుబోయిన శ్రీనివాసులు, కార్యదర్శి బత్తల రత్నయ్య, అంగన్వాడి నాయకులు లక్ష్మి, అరుణ, భవన నిర్మాణ కార్మికుల మండల కార్యదర్శి దండు జాన్సన్, డి వై ఎఫ్ ఐ మండల నాయకులు షేక్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగూరులో చేనేత కార్మికులకు 13 రకాల వంట సామాగ్రి నిత్యవసర సరుకులు పంపిణీ.

- కూటమి ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం..
- మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు నిత్యవసర సరుకులు పంపిణీ

**మర్రిపాడు డిసెంబర్ 17**




మర్రిపాడు మండల పరిధిలోని పొంగూరు గ్రామంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం నాడు నెస్లే వారి సౌజన్యంతో జిల్లా జాయింట్ కలెక్టర్,ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు మరియు మండల తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ చొరవతో వరద బాధితుల సహాయార్థం పొంగూరు గ్రామంలోని 40 మంది చేనేత కార్మికులకు 13 రకాల వంట సామాగ్రిగల నిత్యావసర కిట్లు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పొంగూరు గ్రామ ఉపసర్పంచ్,ఏలూరు. శివయ్య నాయుడు ,ఏలూరు.రమణయ్య, నాయుడు ఏలూరు.రామచంద్రయ్య, నాయుడు పూరిబిండి పెంచల రెడ్డి,డీలర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తంగేడుపల్లి.శ్రీనివాసులు,పొంగూరు డీలర్ శ్రీనివాసులు మండల టీడీపీ తెలుగుయువత ఉపాధ్యక్షులు గుమ్మా.రవీంద్ర రెడ్డి,టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శాఖాపురం సురేష్, వి ఆర్ ఓ డి.రాజశేఖర్ మరియు గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతిలో జరుగుతున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు.**



# ఏపీ రైతులకు రూ. 2,600 కోట్ల పంట బీమా పెండింగ్

- లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలు
- నెల్లూరు జిల్లాలో 35,000 మంది రైతులకు రూ. 101 కోట్ల క్లెయిమ్‌లు పెండింగ్
- పీఎంఎఫ్‌బీవై నిధుల ఆలస్యానికి రాష్ట్ర ప్రీమియం వాటా రాకపోవడమే కారణం
- అమెరికా సుంకాల ప్రభావాన్ని తగ్గించడానికి కేంద్రం బహుముఖ వ్యూహం
- ఎగుమతులను పర్యవేక్షిస్తూ, ప్రోత్సహిస్తున్నాం : కేంద్ర వాణిజ్య శాఖ
- ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం యూఎస్ ప్రభుత్వంతో బలమైన సంబంధం
- ఏపీ నుండి ప్రపంచానికి %వి%20,782 మిలియన్ విలువైన వస్తువుల ఎగుమతి
- ఎఫ్‌టీఏలను అనుసరించడం, జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఉపశమనం

**ఢిల్లీ, డిసెంబర్ 16 :**
గత ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై), పునర్నిర్మించిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం



(ఆర్‌డబ్ల్యుబీసీఐఎస్) అమలు స్థితిపై నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లోక్‌సభలో పలు విషయాలపై ఆరా తీశారు. రాష్ట్రంలో పీఎంఎఫ్‌బీవై, ఆర్‌డబ్ల్యుబీసీఐఎస్ కింద దాదాపు రూ. 2,600 కోట్ల క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయనేది నిజమేనా అని ఆయన వివరాలు కోరారు. నెల్లూరు జిల్లా నుండి 2022-23 రబీ పంట కాలం నుండి రూ. 101 కోట్ల పెండింగ్ క్లెయిమ్‌లతో 35,000 మంది రైతుల దరఖాస్తులు ఉన్నాయనేది వాస్తవమేనా అని ఆరా తీశారు.

**పంట బీమాపై కేంద్ర సమాధానం**

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్నాథ్ ఠాకూర్ సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదట పీఎంఎఫ్‌బీవైను 2016 ఖరీఫ్ సీజన్ నుండి 2019 ఖరీఫ్ సీజన్ వరకు అమలు చేసిందని, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలును నిలిపివేసి, సొంత నిధులతో ఉచిత పంట బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాల తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ 2022 సీజన్ నుండి ఈ-క్రాప్ ఆధారంగా పీఎంఎఫ్‌బీవైలో తిరిగి చేరిందని వివరించారు. 2022-23 రబీ నుండి 2024-25 రబీ కాలానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రీమియం సబ్సిడీ వాటా రాకపోవడంతో నెల్లూరు జిల్లా రైతులతో సహా క్లెయిమ్‌లలో కొంత భాగం చెల్లించాల్సి ఉందని, అయితే, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రీమియం సబ్సిడీ వాటా, గత సీజన్లలో క్లెయిమ్‌లు అర్హత కలిగిన రైతులకు విడుదల చేశామని వివరించారు.

**అమెరికా సుంకాలపై వివరణ**

దేశ పారిశ్రామిక రంగం, ఎగుమతిదారులు, రైతులు, సముద్రపు ఉత్పత్తుల ఎగుమతిదారులపై అమెరికా సుంకాల ప్రభావం గురించి కూడా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వివరాలు కోరారు. ఈ సుంకాల ప్రభావంపై ప్రభుత్వం అధ్యయనం చేసిందా, ప్రభావిత వ్యాపారాల నష్టాలను భర్తీ చేయడానికి, ఇతర మార్కెట్లను అభివృద్ధి చేయడానికి తీసుకుంటున్న చర్యలు తెలియజేయాలని అడిగారు.
కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వం దేశ ఎగుమతులను పర్యవేక్షిస్తూనే ఉందని, వాటిని ప్రోత్సహించడానికి తగిన చర్యలు తీసుకుంటోందన్నారు. ఏప్రిల్-నవంబర్ 2025లో %వి%292.07 బిలియన్ ఎగుమతులు జరిగాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 2024-25లో %వి%20,782.81 మిలియన్ విలువ గల వస్తువులు ప్రపంచానికి ఎగుమతి అయ్యాయని పేర్కొన్నారు.
అమెరికా సుంకాల ప్రభావాన్ని తగ్గించడానికి సమగ్ర బహుముఖ వ్యూహాలను అనుసరిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో పరస్పర ప్రయోజనకరమైన భారతదేశం-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం యూఎస్ ప్రభుత్వంతో బలమైన సంబంధం, ఎగుమతిదారులకు క్రెడిట్ గ్యారెంటీ పథకం, జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా దేశీయ డిమాండ్‌ను పెంచడం, కొత్త దేశాలతో ఎఫ్‌టీఏలను అనుసరించడం వంటి చర్యలు ఉన్నాయని వెల్లడించారు.

# నెల్లూరు రైల్వే ప్రాజెక్టులపై ఎంపీ వేమిరెడ్డి వినతి

- చైర్మన్‌తో ఎంపీ ప్రభాకర్ రెడ్డి సుదీర్ఘ చర్చ
- బిట్రగుంట అభివృద్ధి, ఆర్వోబీ, ఆర్‌యూబీలకు విజ్ఞప్తి
- నడికుడి-శ్రీకాళహస్తి లైను పూర్తిపై దృష్టి
- ఈఎంయూ సేవలు, ప్రధాన రైళ్లకు హాల్టింగ్ కోరిక
- త్వరలో పనులు పూర్తి చేస్తామని చైర్మన్ హామీ

**ఢిల్లీ, డిసెంబర్ 16 :**
నెల్లూరు జిల్లా పరిధిలో రైల్వే ప్రాజెక్టుల పూర్తి చేయడమే లక్ష్యంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పని చేస్తున్నారు. ఈ మేరకు భారత రైల్వే బోర్డు చైర్మన్ సంతోష్ కుమార్ ను మంగళవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కలిసి, జిల్లాలో రైల్వే పరిధిలో పెండింగ్‌లో ఉన్న అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు.



జిల్లాలో లెవెల్ క్రాసింగ్‌లను తొలగించడంలో భాగంగా, కావలి యార్డ్, వేదాయపాళెం, అల్లూరు రోడ్డు, వెంకటాచలం, గూడూరు, పడుగుపాడు, తెట్టు-ఉలవపాడు, వెంకటేశ్వరపాలెం మొదలైన వాటిలో 11 లెవెల్ క్రాసింగ్‌ల వద్ద ఆర్వోబీ (రైల్వే ఓవర్ బ్రిడ్జ్), లేదా ఆర్‌యూబీ (రైల్వే అండర్ బ్రిడ్జ్) లను ఏర్పాటు చేయాల్సి ఉండగా, కావలి యార్డు, తెట్టు-ఉలవపాడులో మాత్రమే పనులు సాగుతున్నాయని, మరికొన్ని నిర్మాణ దశకు చేరుకోలేదని ఎంపీ వివరించారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని పెండింగ్ పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.
నడికుడి-శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైను పనులపై కూడా ఎంపీ వేమిరెడ్డి సంతోష్ కుమార్ దృష్టికి తెచ్చారు. 235 కిలోమీటర్ల పొడవున బ్యాలెన్స్ లైన్ వేయాల్సి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చెన్నై-కోల్‌కత్తా రైల్వే లైన్‌కి ప్రత్యామ్నాయంగా ఈ రైల్వేలైన్ ఉపయోగపడుతుందన్నారు.
నెల్లూరు జిల్లాలో దాదాపు 700 ఎకరాల్లో ఉన్న బిట్రగుంట రైల్వే అభివృద్ధిపై దృష్టి సారించాల్సి ఉందని ఎంపీ ఆయనకు వివరించారు. అన్ని వసతులు ఉన్న బిట్రగుంట ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే రైల్వే పరంగా ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు సంబంధించి ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ యూనిట్‌ను బిట్రగుంటలో ఏర్పాటు చేయవచ్చని వివరించారు.
అలాగే ప్రస్తుతం చెన్నై - సూళ్లూరు పేట మధ్య నడుస్తున్న ఈఎంయూ (ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్) రైల్ సేవలను నాయుడు పేట వరకు పొడిగించాలని వినతి చేశారు. ఈఎంయూ సేవలను నాయుడుపేట వరకు పొడిగించడం వల్ల చుట్టుపక్కల మండలాలు, గ్రామాల నుండి 5 లక్షల మంది జనాభాకు ప్రయోజనం చేకూరుతుందని, చెన్నై, నాయుడుపేట సమీపంలోని పారిశ్రామిక ప్రాంతాలకు ప్రయాణించే శ్రామికులకు ఉపయోగమన్నారు. దాంతో పాటు చెన్నై- బిట్రగుంట మధ్య ఈఎంయూ రైళ్లను కావలి వరకు పొడిగించాలని, శబరి ఎక్స్ప్రెస్, పద్మావతి ఎక్స్ప్రెస్, బెంగళూరు, హౌరా ఎక్స్ప్రెస్, చెన్నై, హౌరా ఎక్స్ప్రెస్, సంఘమిత్ర సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ లకు కావలిలో హాల్టింగ్ ఇవ్వాలని కోరారు. గంగా- కావేరి, కోరమండల్, తమిళనాడు ఎక్స్ప్రెస్ లకు నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్లో హాల్టింగ్ కల్పించాలని తెలిపారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వినతులను పరిశీలించిన రైల్వే బోర్డు చైర్మన్ వీటిపై పరిశీలించి పెండింగ్ ప్రాజెక్టులను, అభివృద్ధి అంశాలను త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# నగర అభివృద్ధి ప్రదాత మంత్రి నారాయణ: తాళ్లపాక అనురాధ

- 48, 5వ డివిజన్లలో అభివృద్ధి పనుల పర్యవేక్షణ
- ప్రజల చిన్న సమస్యలనూ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం
- అభివృద్ధి పనుల నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచన
- టీడీపీ కార్యకర్తలు, ప్రజల నుండి మాజీ మున్సిపల్ చైర్పర్సన్‌కు ఘన స్వాగతం
- మంత్రి నారాయణ అభివృద్ధి చూసి ప్రజలు, కార్యకర్తలు సంతోషం
- కౌంపౌండ్ వాల్ పనులను పరిశీలించిన అనురాధ



- నారాయణ లాంటి నాయకుడు మాకు ఉండటం సంతోషకరం

**నెల్లూరు నగరం, డిసెంబర్ 16 :**
నెల్లూరులో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ తెలిపారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నగరంలోని 48, 5వ డివిజన్లలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ పర్యటించారు. డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె పర్యవేక్షించారు.
ముందుగా ఆమెకు డివిజన్ నాయకులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమెకు తెలియజేశారు. మంత్రి నారాయణ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఎంతో గర్వంగా ఉందని తెలుగుదేశం పార్టీ (టీడీపీ) కార్యకర్తలు తెలిపారు. డివిజన్లో తిరుగుతున్నప్పుడు ప్రజలు తమకు ఘనంగా స్వాగతం పలుకుతూ హర్షిస్తున్నారని తెలిపారు. మంత్రి నారాయణ లాంటి వారు తమకు నాయకుడుగా ఉండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.
డివిజన్ లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా కాంపౌండ్ వాల్‌ను పరిశీలించినట్లు ఆమె చెప్పారు. స్థానిక ప్రజలు చిన్న చిన్న సమస్యలను అనురాధ దృష్టికి తీసుకువెళ్లారు. విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్తామని ప్రజలకు అనురాధ హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు పశ్చిమ మెట్ట సమగ్రాభివృద్ధికి ప్రణాళిక: కలెక్టర్ హిమాన్షు శుక్ల

- పదవీ బాధ్యతలు చేపట్టి 3 నెలలు పూర్తి, పాత్రికేయులతో ఇష్టాగోష్టి
- బిపిసిఎల్ ప్రాజెక్టుకు 2027 ఫిబ్రవరిలో భూమిపూజ సన్నాహాలు
- ఇఫ్కో కిసాన్ సెజ్కు కేబినెట్ ఆమోదం, రెండేళ్లలో కార్యకలాపాలు లక్ష్యం
- క్రీడా మైదానానికి త్వరలో స్థలం కేటాయిస్తాం -ఎమ్మెల్యే
- పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారానికి ఆడిట్ టీంలు
- ఒక గ్రామం-ఒక నెల-4 విజిట్స్ కార్యక్రమానికి త్వరలో అమలు
- పర్యాటకంగా మైపాడు బీచ్, ఉదయగిరి కోట అభివృద్ధి

**నెల్లూరు క్రైం, డిసెంబర్ 16 :**
జిల్లాలో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ, తూర్పు ప్రాంతంతో సమానంగా పశ్చిమ మెట్ట ప్రాంత సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి మూడు నెలలు పూర్తయిన సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో పాత్రికేయులతో కలెక్టర్ హిమాన్షు శుక్ల ఇష్టాగోష్టిగా మాట్లాడారు.

**పరిశ్రమలు, ప్రాజెక్టుల పురోగతి**

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియపై ప్రధానంగా దృష్టి సారించామని



కలెక్టర్ చెప్పారు. దక్షిణ ప్రాంతంతో సమానంగా పశ్చిమ మెట్ట ప్రాంతాలను (ఆత్మకూరు, ఉదయగిరి) కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనేది తన ప్రధాన సంకల్పమని వివరించారు. ఇప్పటికే 11 పెద్ద కంపెనీలతో ఒప్పందాలు కుదిరాయని, 6 కంపెనీల కోసం భూసేకరణ జరుగుతుందని, మరో 5 కంపెనీల కోసం భూములు చూస్తున్నట్లు చెప్పారు.
భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) ప్రాజెక్టు కోసం 6వేల ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉండగా, 3200 ఎకరాలను సేకరించామని, మరో 2800 ఎకరాలు కూడా సిద్ధం చేశామని, ప్రక్రియ కొనసాగుతుందని, అన్ని అనుకూలిస్తే 2027 ఫిబ్రవరిలో బీపీసీఎల్ ప్రాజెక్టు భూమిపూజ సన్నాహాలు చేస్తామని కలెక్టర్ వివరించారు.
ఇండోసోల్ పరిశ్రమకు అడ్డంకులన్నీ తొలగిపోయాయని, ఈ ప్రాజెక్టు కూడా కొలిక్కి వచ్చిందన్నారు.
30 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఇఫ్కో కిసాన్ సెజ్కు భూములను కేటాయిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందని, మొత్తం 2772 ఎకరాల్లో ఇఫ్కో 1600 ఎకరాలను, ప్రభుత్వం 120 ఎకరాలను అభివృద్ధి చేస్తుందని, రాబోయే రెండేళ్లలో కార్యకలాపాలు ప్రారంభించేలా లక్ష్యాలు నిర్దేశించినట్లు చెప్పారు. రామాయపట్నం పోర్టు, ఇండోసోల్, బీపీసీఎల్ పరిశ్రమల ఏర్పాటుతో కావలి నియోజకవర్గం ఒక ఇండస్ట్రియల్ టౌన్‌షిప్గా అభివృద్ధి చెందనుందని, ఇందుకు సంబంధించిన ఒక ప్లాన్‌ను ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు. కోవూరు చక్కెర కర్మాగారాన్ని ఏపీఐఐసీకి అప్పగించి, పర్యావరణ హితమైన పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎంఎస్ఎంఈ పరిశ్రమలను పెద్దఎత్తున ప్రోత్సహించనున్నట్లు చెప్పారు.

**వ్యవసాయం, ప్రజా సమస్యలు**

వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు సాగునీటి ప్రాజెక్టులు, డెల్టా ఆధునీకరణకు చర్యలు తీసుకుంటామని, వరికి ప్రత్యామ్నాయంగా ఇతర వాణిజ్య పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తామని కలెక్టర్ చెప్పారు. చాంపియన్ ఫార్మర్‌ను ఎంపిక చేసి, కొత్త విధానాలతో పంటలు సాగు చేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.
పీజీఆర్ఎస్లో ప్రజలు అందించే సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టామని, ప్రతి అర్జీని పరిష్కరించే వరకు పర్యవేక్షిస్తున్నామని, పరిష్కరించిన అర్జీలపై అభిప్రాయం తెలుసుకునేందుకు కలెక్టరేట్‌లో ఆడిట్ టీంలు పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా త్వరలోనే 'ఒక గ్రామం... ఒక నెల... 4 విజిట్స్' కార్యక్రమాన్ని అమలుచేస్తున్నామని, ఈ కార్యక్రమం ద్వారా కనీసం ఆ గ్రామంలో 50శాతం సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని చెప్పారు. పర్యాటకంగా మైపాడు బీచ్ను, ఉదయగిరి కోటను వారసత్వ సంపదగా అభివృద్ధి చేస్తామన్నారు.

# నెల్లూరులో ఐదుగురు బాలకార్మికులకు విముక్తి

- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రత్యేక డ్రైవ్
- ఆటోనగర్‌లో ఆకస్మిక తనిఖీలు
- బాలుర తల్లిదండ్రులకు కౌన్సెలింగ్
- చట్టపరమైన నిబంధనలు, శిక్షలపై అవగాహన
- ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగింపు




**నెల్లూరు క్రైం, డిసెంబర్ 16**
ఎస్పీఎస్ నెల్లూరు జిల్లా పోలీసులు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఏహెచ్‌టీయూ (అక్రమ మానవ రవాణా నిరోధక యూనిట్) బృందం, విద్య, కార్మిక శాఖ అధికారులతో కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించింది. ఈ డ్రైవ్‌లో భాగంగా ఆటోనగర్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, బాల కార్మికులుగా ఉన్న ఐదుగురు బాలురను గుర్తించి రక్షించారు.
రక్షించబడిన బాలుర తల్లిదండ్రులను పిలిపించి, బాలకార్మిక వ్యవస్థ వల్ల పిల్లల భవిష్యత్తుపై పడే దుష్ప్రభావాలు, చట్టపరమైన నిబంధనలు, శిక్షలు, పిల్లల చదువు, ఆరోగ్యం, భద్రత ప్రాధాన్యతపై విస్తృతంగా కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్ అనంతరం, తగిన హామీలు తీసుకొని పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించారు.
బాలల హక్కుల పరిరక్షణ, వారి సురక్షిత భవిష్యత్తు కోసం ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పోలీసుల ఏహెచ్‌టీయూ బృందం, ఏహెచ్‌టీయూ ఏఎస్ఐలు డి.సతీష్, వై.శ్రీహరి, సహాయక కార్మిక శాఖ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, అనిల్, సుబ్రహ్మణ్యం, నెల్లూరు నగర ఎంఈఓ (మండల విద్య అధికారి) అబ్దుల్ హమీద్, కానిస్టేబుల్ టీవీఎస్ రాంబాబు, ఎన్జీవోలు పాల్గొన్నారు.

# వాలీబాల్‌తో పాటు విద్యలోనూ రాణించాలి

- క్రీడల ప్రోత్సాహానికి కూటమి ప్రభుత్వం
- బుచ్చిరెడ్డిపాళెంలో రాష్ట్ర స్థాయి పోటీల ప్రారంభం
- క్లాసుకు ఒక ఉపాధ్యాయ విధానంతో మార్పులు
- గెలుపు, ఓటములు సహజం, ప్రయత్నం ఆపొద్దు
- మైదాన సదుపాయాల మెరుగుకు కృషి





**బుచ్చిరెడ్డి పాళెం, డిసెంబర్ 16** బుచ్చిరెడ్డిపాళెం పట్టణం డీఎల్ఎన్ఆర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన 69వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి బంతి ఎగురవేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.
అనంతరం ఆమె మాట్లాడుతూ, ఎప్పుడూ నాలుగు గోడల మధ్య చదువులే కాకుండా విద్యార్థులను క్రీడల దిశగా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. క్రీడాకారుల మధ్య పరస్పర సహకారం, కష్టపడే స్వభావం ఉంటేనే వాలీబాల్ లాంటి క్రీడలో రాణించ గలుగుతారన్నారు. క్రీడలలో గెలుపు, ఓటములు సహజమేనని, గెలిచినా, ఓడినా ప్రయత్నాన్ని మాత్రం ఎప్పటికీ ఆపకూడదన్నారు. నెల్లూరు జిల్లా మీద నమ్మకంతో 12 జిల్లాల నుంచి వాలీబాల్ పోటీలకు పిల్లలను పంపిన వారి తల్లిదండ్రులను ఆమె అభినందించారు. బుచ్చిరెడ్డిపాళెంలో జరుగుతున్న రాష్ట స్థాయి పోటీలలో విజేతలై కడపలో జరిగే నేషనల్స్‌లో ఎంపిక కావాలని క్రీడాకారులకు ఆమె ఆశీర్వచనాలు అందచేశారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక విద్యతో పాటు క్రీడలను కూడా ప్రోత్సాహకాలు అందచేస్తుందన్నారు. విద్య శాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో క్లాసుకు ఒక ఉపాధ్యాయ విధానం, పాఠశాలలో నాణ్యమైన భోజనం, నాణ్యమైన బ్యాగులు, స్టడీ కిట్ల గురించి వివరించారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన పీటీఎం (తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు) గురించి ఆమె మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం అవసరమన్న విషయాన్ని మంత్రి లోకేష్ గుర్తించి ఈ సమావేశాల గురించి తెలిపారు. నెలలో రెండు సార్లు ప్రజా ప్రతినిధులు విద్యాలయాలను సందర్శించి బోధన, విద్యార్థుల స్థితిగతులను పర్యవేక్షించాలని కోరారు. క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) అధికారులు, నిర్వాహకులు, కోచ్‌లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఆమె అభినందనలు తెలిపారు. క్రీడా మైదానాలలో సదుపాయాలు మరింత మెరుగు పరిచేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ యిచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ కమిషనర్ అన్వర్ భాష, సీఐ శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, టిడిపి పట్టణ గుత్తా శ్రీనివాసులు, మాజీ పట్టణ అధ్యక్షులు ఎంవీ శేషయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో పాటు బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# అన్న లేకున్నా ఆడేసుకున్న ప్రియాంక - పార్లమెంటులో గర్జన... సర్కారుకు దడ!

**తెలుగు వెలుగు న్యూఢిల్లీ ప్రతినిధి, డిసెంబర్ 17, 2025.**




పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కాంగ్రెస్ అమ్ములపొది నుంచి దూసుకొచ్చిన కొత్త అస్త్రం ప్రియాంక గాంధీ వాద్రా. ఆమె అధికార పక్షానికి చమటలు పట్టిస్తున్నారు. విదేశీ పర్యటనలో ఉన్న అన్న రాహుల్ గాంధీ గైర్హాజరీని ఎత్తిచూపుతూ విమర్శలు గుప్పించిన భారతీయ జనతా పార్టీకి సభలో సీన్ రివర్స్ అయింది. తొలిసారి ఎంపీగా అడుగుపెట్టిన ప్రియాంక తన వాగ్ధాటితో విపక్షాలకు కొత్త ఊపిరి పోయడమే కాకుండా ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్రం ప్రతిపాదించిన జి రామ్ జి బిల్లుపై నిప్పులు చెరుగుతున్నారు. ఉపాధి హక్కును హరించేలా ఈ బిల్లు ఉందని ఆమె చేస్తున్న పోరాటం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. పథకం పేరు నుంచి గాంధీ పేరు తొలగించడం ద్వారా కేంద్రం తన కక్షసాధింపు రాజకీయాలను ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. నిధుల కేటాయింపులో రాష్ట్రాల హక్కులను కాలరాస్తోందని ఆమె గర్జించారు. రాజ్యాంగ విరుద్ధమైన ఈ బిల్లును అడ్డుకుని తీరుతామని ఆమె చేసిన హెచ్చరికలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఢిల్లీ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ప్రియాంక దూకుడు చూస్తుంటే రాహుల్ లేని లోటు కనిపిస్తలేదని కాంగ్రెస్ శ్రేణులు ఖుషీ అవుతున్నాయి.

# విజయ డంకా మోగించిన అశోక్

**- కాంగ్రెస్ను ఖతం చేయడంలో ఫలించిన వ్యూహం**
**- అశోక్ అన్న గెలుపులో కీలక పాత్ర పోషించిన అరెల్లి రమేష్( బిఆర్ఎస్ యంగ్ లీడర్)**

**తెలుగు వెలుగు ఇల్లంతకుంట ప్రతినిధి, డిసెంబర్ 17, 2025.**



రాచపల్లి పంచాయతీ ఎన్నికల్లో ప్రత్యర్థులను దుమ్ము దులిపిన బిఆర్ఎస్. ప్రత్యర్థి పార్టీలకు ఊహ కందని మెజార్టీ ఇచ్చే కీలక పాత్ర పోషించిన రమేష్ మరియు అతని మిత్ర బృందం. ఇద్దరి ప్రత్యర్థుల డిపాజిట్ గల్లంతులో ముఖ్య భూమిక. కాంగ్రెస్ను ఖతం చేయడంలో కీలక పాత్ర. బిజెపిని కోలుకోలేని దెబ్బ కొట్టిన రమేష్ అనుచర బృందం. టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అశోక్ అన్నను గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపిన రమేష్ అన్న అతని అనుచర,మిత్ర బృందం.

# మందమర్రి మండలంలోని సర్పంచ్ లు..

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17 (తెలుగు వెలుగు):**





రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలో జరిగిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో 10 గ్రామ పంచాయతీలలో ఒక గ్రామపంచాయతీ ఏకగ్రీవం కాగా, మిగిలిన 9 గ్రామ పంచాయతీలలో బుధవారం నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన విజేతల వివరాలు ఇలా ఉన్నాయి. మాసు శ్రీనివాస్ (బొక్కలగుట్ట, కాంగ్రెస్), భూక్యా బుజ్జి (పులిమడుగు, స్వతంత్ర), ముత్యం రమ (అందుగులపేట్, కాంగ్రెస్), బచ్చలి రాములు (సారంగపల్లి, స్వతంత్ర), రామటెంకి శ్రీలత (చిర్రకుంట, కాంగ్రెస్), నిండుగురి పున్నం (ఆదిల్ పేట్, స్వతంత్ర), సుంకరి దివ్య (మామిడి గట్టు, స్వతంత్ర), పెంచాల మధు (పొన్నారం, బిఆర్ఎస్), సెగ్గం వెంకటేష్ (వెంకటాపూర్, బిఆర్ఎస్), లు గెలుపొందారు. కాగా శంకర్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా పెరుమాండ్ల వెంకటేష్(కాంగ్రెస్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# పోలింగ్ కేంద్రాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు

## - అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17 (తెలుగు వెలుగు):** మూడవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రారంభమైన నేపథ్యంలో, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, పోలీసులు అమలు చేస్తున్న నిఘా చర్యలు, ఓటర్ల రాకపోకల పరిస్థితిపై వివరంగా సమీక్ష నిర్వహించారు. అవసరమైన చోట అదనపు బందోబస్తు, మోహరింపు చేయాలనీ సూచించారు. ప్రజలు నిర్భయంగా, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్ఐ పెద్దన్న, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలి

**మందమర్రి, డిసెంబర్ 17 (తెలుగు వెలుగు):** సింగరేణిలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలని రక్షణ కమిటీ కన్వీనర్, ఈఅండ్ఎం జిఎం కే శ్రీనివాసులు, ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ లు సూచించారు. 56వ రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా సేఫ్టీ కమిటీ బృందం బుధవారం ఏరియాలోని 28 మెగా వాట్స్ సోలార్ పివి పవర్ ప్లాంట్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రక్షణ కమిటీ కన్వీనర్, ఈఅండ్ఎం జిఎం కే శ్రీనివాసులు, ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ లు మాట్లాడుతూ, అధికారులు ఇచ్చిన సేఫ్టీ ఆపరేషన్ ప్రొసీజర్స్ ను తప్పనిసరిగా పాటించాలని, దీంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండి, సంస్థకి, దేశ భవిష్యత్తుకు మంచి పేరు వస్తుందన్నారు. సంస్థ మనుగడ ఉండాలంటే వంద శాతం పనిగంటలు ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బొగ్గు నిక్షేపాలు రానున్న కాలంలో తగ్గనున్నాయని, సింగరేణి ముఖ్య లక్ష్యం బొగ్గు ఉత్పత్తి అయినప్పటికీ సింగరేణి భావితరాలకి గుర్తుండే విధంగా డైవర్సిఫికేషన్ (వివిధీకరణ)లో భాగంగానే సోలార్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజ్, రెన్యువబిల్ ఎనర్జీ కింద జియో థర్మల్ మొదలగు వాటిపైన వెళ్లడం జరుగుతుందని వివరించారు. రక్షణ కోసం ఉద్యోగులు అధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన రక్షణ పరికరాలను, పనిముట్లు వాడాలని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సూచించారు. అందుకు ప్రతి ఒక్కరు



తమ వంతు కృషి చేయాలన్నారు. ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ బాగుంటుందని, మంచి ఆహారపు అలవాట్లను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని సూచించారు. సింగరేణి లక్ష్యం రక్షణతో కూడిన ఉత్పత్తి అని తెలిపారు. సోలార్ ఎనర్జీ దేవుడిచ్చిన వరమని, రాజస్థాన్ లో సైతం 500 మెగావాట్ల ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి సింగరేణి ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రస్తుతానికి ఏరియాలో 43 మెగా వాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తుండగా, ఇంకా 67.5 మెగావాట్ల ఉత్పత్తి ప్రారంభించుకోబోతున్నామన్నారు. మొత్తం మీద ఏరియాలో 110 మెగావాట్ల విద్యుత్ ప్లాంటును ఇంకో రెండు నెలల్లో ప్రారంభించుకోవడం జరుగుతుందని, సింగరేణిలోనే ఇంత మొత్తంలో విద్యుత్ ఉత్పత్తి చేయడంలో ఏరియా ది మొదటి స్థానమని తెలిపారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం సింగరేణి సంస్థలో మొదటిసారి ఏరియాలో నెలకొల్పడం జరిగిందని, దీనితో పగలు ఉత్పత్తి అయిన విద్యుత్తును స్టోర్ చేసి రాత్రి సమయంలో వాడుకోవడానికి వీలుగా ఉంటుందన్నారు. అనంతరం



సోలార్ ప్లాంట్ లో అనుకోకుండా ప్రమాదాలకు ఉద్యోగులు గురైనప్పుడు ఉద్యోగికి అందించే ప్రథమ చికిత్స గురించి ఫస్ట్ ఎయిడ్ మెంబర్స్ ఉద్యోగులకు వివరించారు. అనంతరం ఏరియా కమ్యూనికేషన్ సెల్ వారిచే రక్షణ జాగ్రత్తల గురించి వివరిస్తూ, ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో లఘు నాటికను ప్రదర్శించగా, నాటిక వీక్షకులను విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం జివిల్ ప్రసాద్, ఏరియా రక్షణ అధికారి భూశంకరయ్య, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సేఫ్టీ కమిటీ సభ్యులు పి శ్రీనివాస్ రెడ్డి, పి నాగేశ్వరరావు, టి మహేందర్, ఎస్ శ్రీనివాస్, కేకే డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కే నాగేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ, సోలార్ ఎస్ఈ ఈఅండ్ఎం నరేష్, సీనియర్ అధికారులు సోలార్ ప్లాంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి

**- తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, అడ్వకేట్ రాజలింగు మోతె**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17 (తెలుగు వెలుగు):** పెన్షనర్ల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, అడ్వకేట్ రాజలింగు మోతె తెలిపారు. బుధవారం జాతీయ పెన్షనర్స్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పదవీ విరమణ చేసిన పెన్షనర్లు నేడు అనేక ఆర్థిక, వైద్య, సామాజిక సమస్యలతో



ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ అనేది దయ కాదని, ఉద్యోగి సంపాదించిన హక్కు అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వాలు పెన్షనర్ల సంక్షేమానికి చర్యలు వెంటనే తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పెన్షన్లను ప్రతి నెల నిర్దిష్ట తేదీన చెల్లించడం, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల మాదిరిగానే పెన్షనర్లకు కూడా (డీఏ )పెంపు, బకాయిలు చెల్లించాలని, ప్రతి పే రెవిజన్ (పిఆర్సి) లో పెన్షన్ రివిజన్ తప్పనిసరి చేయాలని అన్నారు. కనీస పెన్షన్ను పెంచి, జీవన వ్యయాలకు అనుగుణంగా సవరించాలన్నారు. పెన్షనర్లకు ఉచిత క్యాష్లెస్ వైద్య సేవలు, ఆరోగ్య బీమా పథకాలను బలోపేతం చేయాలని తెలిపారు. కుటుంబ పెన్షన్ మంజూరులో సరళమైన విధానాలు అమలు చేయాలని, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పెన్షనర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. సీనియర్ సిటిజన్లుగా పెన్షనర్లకు రవాణా, విద్యుత్, నీటి బిల్లుల్లో రాయితీలు కల్పించాలని, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల్లో పెన్షనర్లకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. పెన్షనర్ల సమస్యలను నిర్లక్ష్యం చేయడం సమాజానికి మంచిది కాదని, ప్రభుత్వం వెంటనే స్పందించి స్పష్టమైన విధాన నిర్ణయాలు తీసుకోవాలని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం తరుపున ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన 3వ విడత ఎన్నికల ప్రక్రియ

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17 (తెలుగు వెలుగు):** రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 3వ విడత ఎన్నికల ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు, భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ లతో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. 3వ విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని చెన్నూరు, మందమర్రి, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.




ఇందులో 102 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను, 390 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలు ఏకగ్రీవం కాగా, 98 స్థానాలకు, 868 వార్డు సభ్యుల స్థానాలకు గాను, 1 వేయి 905 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలలో నామినేషన్లు రాకపోవడం, సరైన నామినేషన్లు సమర్పించకపోవడం మినహాయించి 153 స్థానాలు ఏకగ్రీవం కాగా, 711 స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికలలో 1 లక్ష 6 వేల 889 మంది ఓటర్లు ఉండగా, 87.78 శాతంతో 93 వేల 822 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 18వ తేదీన ఉదయం 10 గంటల వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి



అమలులో ఉంటుందని, ఎన్నికలలో గెలుపొందిన వారు విజయోత్సవ వేడుకలు నిర్వహించకూడదని తెలిపారు. గ్రామపంచాయతీ నూతన కార్యవర్గం సమన్వయంతో గ్రామీణ స్థాయి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 3వ విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా 3వ విడతలలో పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ బస్ స్కీమ్ పేరుతో దోపిడీ: రాయచోటి డిపోలో విద్యార్థి నుంచి అక్రమ వసూలు....!!

**తెలుగు వెలుగు అన్నమయ్య జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17,2025.**
**అన్నమయ్య జిల్లా:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న శ్రీ శక్తి ఉచిత బస్ ప్రయాణ పథకంను కొందరు RTC ఉద్యోగులు తమ వ్యక్తిగత లాభాలకు వాడుకుంటున్నారా? అనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. అన్నమయ్య జిల్లా రాయచోటి RTC డిపో పరిధిలో జరిగిన తాజా ఘటన ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.
రాయచోటి నుంచి మల్లూరు వెళ్లే ఓ కళాశాల విద్యార్థి ఆసాధి సుశాంత్ వద్ద చెల్లుబాటు అయ్యే బస్ పాస్ ఉన్నా, కండక్టర్ టికెట్ ఇవ్వలేదు. బదులుగా ?20 నగదు లేదా PhonePe ద్వారా వ్యక్తిగత నంబర్కు చెల్లింపులు చేయించి, పురుషుడైన ఆసాధి సుశాంత్




అను విద్యార్థికి "శ్రీశక్తి ద– మహిళల ఉచిత టికెట్" జారీ చేసినట్టు బాధితుడు ఆరోపిస్తున్నాడు.
ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఫ్రీ టికెట్ మహిళలకు మాత్రమే వర్తించాల్సి ఉండగా, పురుష ప్రయాణికుడికి ఇవ్వడం ఒక వైపు తప్పయితే, మరో వైపు టికెట్ పేరుతో డబ్బులు వసూలు చేయడం నేరంగా పరిగణించాల్సిన అంశమని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు, స్పష్టమైన అక్రమం అని వారు అంటున్నారు.
ఈ ఘటనపై స్పందించిన స్థానికులు, RTC డిపో మేనేజర్తో పాటు జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సంబంధిత కండక్టర్పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఫ్రీ బస్ స్కీమ్ అమలులో జరుగుతున్న అక్రమాలపై జిల్లా స్థాయి విజిలెన్స్ విచారణ చేపట్టాలని కోరుతున్నారు.
ప్రజల కోసం రూపొందించిన సంక్షేమ పథకాలే ప్రజలను మోసగించే ఆయుధాలుగా మారితే, ప్రభుత్వంపై నమ్మకం ఎలా నిలుస్తుంది? అన్న ప్రశ్న ఇప్పుడు అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

